వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
VOICE OF PRAJALU
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
సోమవారం, మార్చి 23, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఇరాన్ యుద్ధం ట్రంప్ తప్పిదమే.. సీఐఏ మాజీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు

మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై సొంతగడ్డపైనే విమర్శల సెగ తగులుతోంది. ఇరాన్‌తో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు ట్రంప్ మొండి వైఖరి, దూకుడు నిర్ణయాలే కారణమని సాక్షాత్తూ అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ) మాజీ డైరెక్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ విధానాల వల్ల అమెరికా ఇప్పుడు బయటకు రాలేని ఒక ఊబిలో చిక్కుకుపోయిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇరాన్ శక్తిసామర్థ్యాలను, వారి ప్రతిఘటనను అంచనా వేయడంలో వైట్‌హౌస్ పూర్తిగా విఫలమైంది. ట్రంప్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలు దేశాన్ని వెనక్కి రాలేని స్థితికి నెట్టేశాయి" అని మాజీ సీఐఏ చీఫ్ విశ్లేషించారు. దౌత్యపరమైన పరిష్కారాలను పక్కనపెట్టి, సైనిక చర్యలకే ట్రంప్ మొగ్గుచూపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ఒకవేళ ఇరాన్ అణు విద్యుత్ కేంద్రాలపై దాడి చేస్తే, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, ఆస్తులే లక్ష్యంగా ఇరాన్ ఎదురుదాడి చేస్తుందన్న హెచ్చరికను తేలికగా తీసుకోరాదని గుర్తుచేశారు.



## కార్యకర్తలే పార్టీకి బలం :మహేశ్‌కుమార్‌గౌడ్

**కాంగ్రెస్ పార్టీ శాశ్వతమని వ్యాఖ్య**

**వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు గెలుస్తామన్న ధీమా**

**బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కష్టమని వ్యాఖ్య**

**సభలో కార్యకర్తలపై ఎంపీ చామల ఆగ్రహం**

యాదాద్రి : యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుపై ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ పార్టీ శాశ్వతమని, కార్యకర్తలే పార్టీకి అసలు బలం అని స్పష్టం చేశారు. కార్యకర్తలు లేకుంటే పార్టీలు, ప్రభుత్వాలు నిలవవని పేర్కొన్నారు. డీసీసీ కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అనేక త్యాగాల ఫలితంగా నిర్మితమైందని, ఇది ప్రజల పార్టీ అని అన్నారు. పార్టీ కోసం కష్టపడితే ఫలితాలు తప్పక దక్కుతాయని కార్యకర్తలకు

(మిగతా 2వ పేజీలో)

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ప్రతి రైతు ఆదాయం పెరిగి కారు కొనుగోలు చేసే స్థాయికి చేరాలి: సీఎం రేవంత్**

**పంట మార్పిడి, ఆయిల్‌పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి**

**రైతుభరోసా నిధుల విడుదలతో ఉపశమనం.. సిద్దిపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం**



సిద్దిపేట : సిద్దిపేట జిల్లాలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. "ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలవదు" అన్న భావనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతుల సంక్షేమంలో ఎక్కడా వెనుకంజ వేయబోమని స్పష్టం చేశారు. రైతులను ఆర్థికంగా బలపరిచేందుకు రైతుభరోసా పథకం కింద భారీ స్థాయిలో నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. తొలి విడతలో విడుదల చేసిన నిధులు త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని వెల్లడించారు. మొత్తం 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

వ్యవసాయం లాభదాయకంగా మారాలంటే పంటల వైవిధ్యం

(మిగతా 2వ పేజీలో)



## అవగాహనలేమితో సీఎంతో రాష్ట్ర పరువు పోతుంది: హరీశ్

**ఇక్రిశాట్‌పై సీఎం వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం**

**అంతర్జాతీయ సంస్థను అమెరికా కేంద్రంగా పేర్కొనడంపై విమర్శలు**

**ప్రాథమిక అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపణ**

**రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోందని ఆందోళన**

**బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. పటాన్‌చెరులో ఉన్న అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఇక్రిశాట్‌ను అమెరికా సంస్థగా పేర్కొనడం సీఎం అవగాహనలేమికి నిదర్శనమని విమర్శించారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో సీఎం చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హరీశ్‌రావు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇక్రిశాట్ ఏ ఒక్క దేశానికి చెందినది కాదని, ఇది సీజీఐఏఆర్ వ్యవస్థలో భాగమైన స్వతంత్ర అంతర్జాతీయ పరిశోధనా సంస్థ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సంస్థ ఏర్పాటులో ఎఫ్ఏఓ, యూఎన్డీపీ, వరల్డ్ బ్యాంక్ వంటి అంతర్జాతీయ సంస్థలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్లు, భారత ప్రభుత్వం మరియు పలు దేశాల సహకారంతో

(మిగతా 2వ పేజీలో)

# ఇజ్రాయెల్ అణు కేంద్రాలపై ఇరాన్ దాడులు

**యుద్ధం మరింత ముదురుతోంది**

**అరాద్, డిమోనా నగరాలపై క్షిపణుల వర్షం**

**అణు కేంద్రాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు**

**ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ విఫలం... 180 మందికి పైగా గాయాలు**

**గల్ఫ్ దేశాల్లో అమెరికా స్థావరాలపైనా దాడులు**

**హెజ్బొల్లా దాడులతో ఉత్తర ఇజ్రాయెల్‌లో ఉద్రిక్తతలు**

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు మరింత విస్తరిస్తున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న దాడులుప్రతిదాడులతో పరిస్థితి రోజురోజుకు తీవ్రతరం అవుతోంది. యుద్ధం 23వ రోజుకు చేరుకున్న నేపథ్యంలో, ఇరాన్ తన ప్రతీకార దాడులను మరింత ఉధృతం చేసింది. నెగెవ్ ఎడారిలో ఉన్న ఇజ్రాయెల్ కీలక అణు పరిశోధన కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ భారీ స్థాయిలో క్షిపణి దాడులు జరిపింది. అరాద్, డిమోనా నగరాలపై బాంబుల వర్షం కురిపిస్తూ వందల కిలోల వార్‌హెడ్లతో కూడిన బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఈ దాడుల్లో కనీసం 180 మందికి పైగా గాయపడగా, పలువురి

(మిగతా 2వ పేజీలో)





## నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

**శాసనసభ, మండలిలో సాధారణ చర్చ ప్రారంభం**

**25 నుంచి పద్దులపై విశ్లేషణకు శ్రీకారం**

**2 కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

**రంజాన్ విరామం తర్వాత ఉభయ సభల పునఃప్రారంభం**

**వైద్య విధాన పరిషత్ బిల్లు సహా పలు అంశాలపై చర్చ**

హైదరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌పై శాసనసభ, శాసనమండలిలో సోమవారం నుంచి సాధారణ చర్చ ప్రారంభం కానుంది. 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఈ నెల

(మిగతా 2వ పేజీలో)

## అవమానాలతో విసిగిపోయా కాంగ్రెస్‌కు గుడ్‌బై: జీవన్‌రెడ్డి

**సీఎం రేవంత్ కూడా నా పరిస్థితికి కారణమేనని ఆరోపణ**

**20 నెలలుగా మానసిక వేదనలో ఉన్నానని వ్యాఖ్య**

**ఫిరాయింపు ఎమ్మెల్యేల జోక్యంపై తీవ్ర అసంతృప్తి**

**ఈనెల 25న పార్టీకి రాజీనామా చేస్తానని స్పష్టం**

**భవిష్యత్ కార్యాచరణపై అనుచరులతో చర్చలు**



జగిత్యాల: కాంగ్రెస్ పార్టీలో కొనసాగడం ఇక సాధ్యం కాదని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రకటించారు. గత 20 నెలలుగా అవమానాలు భరిస్తూ తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తన పరిస్థితికి కారణమని ఆరోపించారు. ఈనెల 25న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయనున్నట్లు వెల్లడించారు. ఆదివారం జగిత్యాలలో మీడియాతో మాట్లాడిన జీవన్‌రెడ్డి, పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేల జోక్యం పెరగడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఫలితంగా పార్టీ వ్యవస్థ పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై గౌరవం ఉన్నప్పటికీ, తన సమస్యకు పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. తన గౌరవానికి భంగం కలిగే పరిస్థితులు ఏర్పడ్డాయని, ఈ పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం అసాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ, మంత్రి పదవికి అర్హత ఉన్నా తనను పక్కన పెట్టారని అన్నారు. ఈ వ్యవహారంలో కొందరు నేతల పాత్రపై కూడా ఆయన అసంతృప్తి

(మిగతా 2వ పేజీలో)




## హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కొత్త మెలిక.. నౌక దాటాలంటే 16 కోట్లు కట్టాల్సిందే!

## స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు

**ప్రభుత్వాధినేతగా 8,931 రోజులు...**

**పవన్‌కుమార్ చామ్లింగ్ రికార్డు బద్దలు**

**గుజరాత్ సీఎం నుంచి ప్రధాని దాకా నిరంతర సేవా ప్రయాణం**

**కేంద్ర మంత్రుల ప్రశంసల వెల్లువ**

**'మోదీ యుగం' దేశ రూపురేఖలు మార్చిందని వ్యాఖ్యలు**



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అత్యవసరమని సీఎం పేర్కొన్నారు. వరి పంటపైనే ఆధారపడకుండా తృణధాన్యాలు, ఆకు కూరలు, ఆయిల్‌పామ్ వంటి పంటలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. పంట మార్పిడితో రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రతి రైతు కారు కొనుగోలు చేసే స్థాయికి చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. సిద్దిపేటలో ప్రారంభించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని రైతులకు అంకితం చేస్తూ, ఈ రంగంలో రాష్ట్రాన్ని ముందంజలో నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు ఉత్పత్తి చేసే పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించేలా కేంద్రంతో చర్చలు జరుపుతామని చెప్పారు. ఇక రాష్ట్రంలో అభివృద్ధి పనులకు కూడా పెద్దపీట వేస్తున్నామని, సిద్దిపేటలో కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయ వివక్ష ఉండదని స్పష్టం చేశారు. ఏ పార్టీకి చెందిన నియోజకవర్గమైనా ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమని తెలిపారు. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధ ప్రభావంతో భవిష్యత్తులో యూరియా కొరత తలెత్తే అవకాశం ఉందని సీఎం హెచ్చరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కేంద్రంతో సమన్వయం చేసుకుని రాష్ట్రానికి తగిన ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రైతుల అభివృద్ధి, సంక్షేమమే నిజమైన "బంగారు తెలంగాణ"కు పునాది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.



# ఇజ్రాయెల్ అణు కేంద్రాలపై ఇరాన్ దాడులు



పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడిలో ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థ విఫలం కావడం గమనార్హం. అయితే, ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఆశ్చర్యకరమని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యానించారు. దాడి జరిగిన ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. యుద్ధంలో తమ లక్ష్యాలను సాధించేవరకు వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మరోవైపు, గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై కూడా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులు జరిపింది. సౌదీ అరేబియా, యూఏఈ తదితర దేశాలు ఈ దాడులను మధ్యలోనే అడ్డుకున్నట్లు వెల్లడించాయి. ఇదే సమయంలో హెజ్బొల్లా మిలిటెంట్లు ఉత్తర ఇజ్రాయెల్‌పై తీవ్ర దాడులు కొనసాగిస్తూ ఒకరి మరణానికి కారణమయ్యాయి. ఇక ఇరాన్‌లోనూ ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ఆసుపత్రులు, కీలక మౌలిక సదుపాయాలపై దాడులు జరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. లెబనాన్‌లో కూడా పరిస్థితి విషమంగా మారి వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలకు దారితీస్తోంది. ఇరాన్ వద్ద ఉన్న మారణాయుధాలు ప్రపంచానికి పెనుముప్పుగా మారుతున్నాయని నెతన్యాహు పేర్కొన్నారు. హార్మూజ్ జలసంధి మూసివేత అంశంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేయగా, ఇరాన్ కూడా గట్టి ప్రతిస్పందన వ్యక్తం చేసింది. మొత్తానికి, పశ్చిమాసియాలో పరిస్థితి అదుపు తప్పే దిశగా సాగుతోంది. ఈ యుద్ధం మరింత విస్తరించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సుదీర్ఘ రాజకీయ జీవితంలో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించారు. స్వతంత్ర భారతదేశంలో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన నాయకుడిగా రికార్డు సృష్టించారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం దేశ ప్రధానిగా కొనసాగుతూ ఆదివారం నాటికి మొత్తం 8,931 రోజులపాటు అధికారంలో కొనసాగింది. ఈ క్రమంలో సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్‌కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న 8,930 రోజుల రికార్డును అధిగమించారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మోదీ, 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. అనంతరం దేశ ప్రధానమంత్రిగా ఎన్నికై వరుసగా మూడు పర్యాయాలు అధికారంలో కొనసాగుతున్నారు. సీఎంగా, ప్రధానిగా కలిపి ఆయన సాధించిన ఈ నిరాటంక సేవా ప్రయాణం భారత రాజకీయ చరిత్రలో అరుదైన ఘనతగా నిలిచింది. మోదీ ఈ మైలురాయిని చేరుకున్న సందర్భంగా కేంద్ర మంత్రులు, బీజేపీ నాయకులు అభినందనలు తెలిపారు. దేశం కోసం, ప్రజల కోసం ఆయన నిరంతరం శ్రమిస్తున్నారని, 24 ఏళ్లకుపైగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా



సేవలందించడం ఆయన అంకితభావానికి నిదర్శనమని హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. 'మోదీ యుగం' దేశ అభివృద్ధి దిశను మార్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ రాజకీయ ప్రస్థానం అనేక రికార్డులతో నిండి ఉంది. గుజరాత్‌లో నాలుగు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఎక్కువకాలం సీఎంగా పనిచేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించిన తొలి ప్రధానిగా కూడా ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అంతేకాకుండా రెండు పూర్తి పదవీకాలాలను విజయవంతంగా పూర్తి చేసిన ఏకైక కాంగ్రెసేతర ప్రధానిగా నిలిచారు. ప్రస్తుతం వరుసగా మూడోసారి ప్రధానిగా కొనసాగుతున్నారు. వరుసగా మూడు సార్లు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ఆయన నాయకత్వం మరింత బలపడింది. 2014, 2019, 2024 ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించారు. ఈ క్రమంలో ఇందిరాగాంధీ రికార్డును అధిగమించి, వరుసగా ఎక్కువకాలం ప్రధానిగా కొనసాగిన రెండో నాయకుడిగా నిలిచారు. మొత్తంగా మోదీ సాధించిన ఈ 8,931 రోజుల ప్రస్థానం ఆయన రాజకీయ దృఢసంకల్పం, సేవా దృక్పథానికి ప్రతీకగా నిలిచింది. దేశాన్ని 'వికసిత్ భారత్' దిశగా తీసుకెళ్లే నాయకుడిగా ఆయన పాత్రపై అధికారపక్షం విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## గల్ఫ్ ప్రయాణికులకు గమనిక.. నేడు 30 విమానాలు నడుపుతున్న ఎయిర్ ఇండియా

పశ్చిమాసియాలోని పలు మార్గాల్లో విమాన సర్వీసులను పరిమితం చేసినప్పటికీ, నేడు (23న) మొత్తం 30 షెడ్యూల్డ్, నాన్-షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నట్లు ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రకటించాయి. ఈ మేరకు ఆ సంస్థలు ఒక అధికారిక ప్రకటన విడుదల చేశాయి. భారత్, సౌదీ అరేబియాలోని జెడ్డా మధ్య మొత్తం 10 విమానాలు యథావిధిగా నడుస్తాయి. ఢిల్లీ, ముంబైల నుంచి ఎయిర్ ఇండియా ఒక్కో రిటర్న్ సర్వీసును ఆపరేట్ చేస్తుండగా, బెంగళూరు, కోజికోడ్, మంగళూరు నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు నడుస్తాయి. వీటితో పాటు మస్కట్‌కు 4, రియాద్‌కు 4 షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. షెడ్యూల్డ్ సర్వీసులతో పాటు, యూఏఈ, సౌదీ అరేబియాలకు 12 ప్రత్యేక విమానాలను కూడా నడుపుతున్నట్లు ఎయిర్ ఇండియా గ్రూప్ వెల్లడించింది. భారత, స్థానిక అధికారుల నుంచి అవసరమైన అనుమతులు పొందిన తర్వాతే ఈ విమానాలను ఆపరేట్ చేస్తున్నామని పేర్కొంది. ఈ ప్రత్యేక సర్వీసుల ద్వారా దుబాయ్, అబుదాబి, షార్జాలకు ప్రయాణించవచ్చు. అయితే, యూఏఈలోని రస్ అల్ ఖైమా, అల్ ఐన్, ఒమన్‌లోని సలాలా, సౌదీలోని దమామ్, బహ్రెయిన్, దోహా, కువైట్, టెల్ అవీవ్‌లకు ఎలాంటి షెడ్యూల్డ్ లేదా ప్రత్యేక విమానాలు ఉండవని స్పష్టం చేసింది. ఉత్తర అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా వంటి ఇతర ప్రాంతాలకు వెళ్లే విమానాలు మాత్రం షెడ్యూల్ ప్రకారమే నడుస్తాయని తెలిపింది. తాత్కాలికంగా సేవలు నిలిచిపోయిన మార్గాల్లో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులు ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా తమ ప్రయాణాన్ని రీ-బుక్ చేసుకోవచ్చని లేదా పూర్తి రీఫండ్ పొందవచ్చని ఎయిర్ ఇండియా సూచించింది. సహాయం కోసం తమ వెబ్‌సైట్ లేదా కస్టమర్ సపోర్ట్ సెంటర్లను సంప్రదించాలని కోరింది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులు వాట్సాప్ ద్వారా కూడా రీ-బుకింగ్ చేసుకునే సౌకర్యం కల్పించింది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్ న్యూస్.. ఇక ప్రతి వారం బిల్లులు



తెలంగాణలో పేదల సొంతింటి కలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శుభవార్త అందించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి బిల్లులను ఇకపై ప్రతీ వారం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో నిర్మాణ పనుల్లో జాప్యం తొలగిపోయి, ఇళ్ల నిర్మాణం వేగవంతం కానుందని లబ్ధిదారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వీలైనంత త్వరగా తమ ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. బిల్లుల చెల్లింపు బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, ప్రతి వారం నిధులు విడుదలయ్యేలా చూస్తామని భరోసా ఇచ్చారు. గతంలో ఈ పథకం ప్రారంభమైనప్పుడు వారానికోసారి బిల్లులు ఇచ్చినా, ఆ తర్వాత ఆర్థిక కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని గుర్తుచేసుకున్నారు. ఇప్పుడు ఆ ప్రక్రియను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న విమర్శలను భట్టి విక్రమార్క తిప్పికొట్టారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటుంటే, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు రూ.5 లక్షల ఆరోగ్య బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. అలాగే, ఇప్పటివరకు ఉన్న పరిమితులను తొలగించి, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదివే ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింపజేస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటికే కొన్ని ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇళ్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. హైదరాబాద్‌తో సహా ఇతర పట్టణ ప్రాంతాల్లో కూడా అర్హులను ఎంపిక చేయనున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. తాజాగా బిల్లుల చెల్లింపుపై భట్టి ఇచ్చిన హామీతో ఇళ్ల నిర్మాణంలో మరింత వేగం పుంజుకోనుంది.

## కార్యకర్తలే పార్టీకి బలం :మహేశ్‌కుమార్‌గౌడ్

భరోసా ఇచ్చారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ, బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్లగా మారిందని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనీసం వంద సీట్లు గెలుస్తుందని, నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ సంఖ్య 140 దాటుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇక ప్రధాన పోటీ బీజేపీతోనే ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టిన మహేశ్‌కుమార్‌గౌడ్, ఏప్రిల్ నెలాఖరులోగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా, సభలో ఒక సందర్భంలో భువనగిరి ఎంపీ చామల కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను మాట్లాడుతున్న సమయంలో కొందరు కార్యకర్తలు మాట్లాడుకుంటుండటంతో అసహనం వ్యక్తం చేస్తూ, సభలో క్రమశిక్షణ పాటించాలని హెచ్చరించారు. ఈ ఘటనతో సభలో కాసేపు ఉద్రిక్తత నెలకొంది.

## అవగాహనలేమితో సీఎంతో రాష్ట్ర పరువు పోతుంది: హరీశ్

ఇది ఒక గ్లోబల్ వేదికగా ఎదిగిందని వివరించారు. ఇలాంటి కీలక సంస్థను అమెరికా రీసెర్చ్ సెంటర్‌గా పేర్కొనడం దారుణమని హరీశ్‌రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి ఇలాంటి ప్రాథమిక విషయాలపై కూడా అవగాహన లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై సరైన అవగాహన లేకుండా మాట్లాడటం తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నల్లమల సరిహద్దులు, కృష్ణాగోదావరి జలాలు వంటి కీలక అంశాలపైనే కాకుండా కళ్లముందు ఉన్న సంస్థలపై కూడా సీఎం సరైన అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇది పాలనలో బాధ్యతా రాహిత్యాన్ని చూపిస్తోందని అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి చేసే ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల ముందుకు వెళ్లే ముందు విషయాలను పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని, ఇకపై నోటికి వచ్చినట్టు వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్త పడాలని హితవు పలికారు.

## అవమానాలతో విసిగిపోయా కాంగ్రెస్‌కు గుడ్‌బై: జీవన్‌రెడ్డి

వ్యక్తం చేశారు. ఇక పార్టీకి రాజీనామా చేసిన తర్వాత అభిమానులు, అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. ఈ పరిణామం రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయాల్లో కీలక మలుపుగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## నేటి నుంచి బడ్జెట్‌పై చర్చ

20న శాసనసభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మండలిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. రంజాన్ పండుగ సందర్భంగా రెండు రోజుల విరామం అనంతరం ఉభయ సభలు సోమవారం తిరిగి సమావేశం కానున్నాయి. సోమ, మంగళవారాల్లో బడ్జెట్‌పై సాధారణ చర్చ నిర్వహించనుండగా, ఈ నెల 25 నుంచి పద్దులపై వివరణాత్మక చర్చ ప్రారంభం కానుంది. సభ్యులు వివిధ శాఖల కేటాయింపులు, వ్యయాలపై విశ్లేషణ చేపట్టనున్నారు. సోమవారం శాసనసభలో ప్రభుత్వం రెండు కీలక బిల్లులను ప్రవేశపెట్టనుంది. ప్రశ్నోత్తరాల సమయం అనంతరం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ వైద్య విధాన పరిషత్ బిల్లు2026ను ప్రవేశపెడతారు. అనంతరం ప్రభుత్వ ఉద్యోగుల నియామకాల నియంత్రణ, సిబ్బంది, వేతన చెల్లింపుల క్రమబద్ధీకరణకు సంబంధించిన సవరణ బిల్లును ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టి చర్చకు తీసుకురానున్నారు. ఈ బిల్లులపై చర్చ, ఆమోదం పూర్తయ్యాక బడ్జెట్‌పై సాధారణ చర్చ కొనసాగుతుంది. అదే విధంగా శాసనమండలిలో కూడా ప్రశ్నోత్తరాల సమయం అనంతరం బడ్జెట్‌పై చర్చ ప్రారంభమవుతుంది. ఇక తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు సంబంధించిన 201819 వార్షిక నివేదికను మంత్రి జూపల్లి కృష్ణారావు సభలలో సమర్పించనున్నారు. అలాగే తెలంగాణ వైద్య విధాన పరిషత్ (రద్దు) బిల్లును ప్రవేశపెట్టి, దాని స్థానంలో 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఉద్యోగులకు ఇకపై 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించే విధానాన్ని అమలు చేయనున్నారు




## హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కొత్త మెలిక.. నౌక దాటాలంటే 16 కోట్లు కట్టాల్సిందే!

ప్రపంచ చమురు వాణిజ్యానికి జీవనాడి వంటి హర్మూజ్ జలసంధిలో ఇరాన్ తీసుకున్న ఓ సంచలన నిర్ణయం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో, ఈ కీలకమైన జలసంధి గుండా ప్రయాణించే ప్రతి వాణిజ్య నౌక నుంచి ఏకంగా 2 మిలియన్ డాలర్లు (సుమారు రూ.16.5 కోట్లు) 'ట్రాన్సిట్ ఫీజు'గా వసూలు చేయాలని ఇరాన్ యోచిస్తోంది. ఈ విషయాన్ని ఇరాన్‌కు చెందిన ఒక కీలక పార్లమెంటు సభ్యుడు వెల్లడించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. ప్రస్తుతం అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో తమ రక్షణ వ్యయాలను భరించడానికి, జలసంధిలో భద్రతను పర్యవేక్షించడానికి ఈ నిధులు అవసరమని ఇరాన్ వాదిస్తోంది. ఫిబ్రవరి 28 నుంచి ఈ మార్గాన్ని మూసివేసి అంతర్జాతీయ వాణిజ్యానికి ఆటంకాలు సృష్టించిన ఇరాన్, ఇప్పుడు దాన్ని పాక్షికంగా తెరిచినా భారీ మూల్యం చెల్లించాల్సిందేనని పరోక్ష సంకేతాలు పంపుతోంది. ఈ చర్య ద్వారా పెద్ద ఎత్తున నిధులు సమీకరించుకోవాలనేది ఇరాన్ వ్యూహంగా కనిపిస్తోంది. రోజుకు లక్షల బ్యారెళ్ల ముడిచమురు రవాణా అయ్యే హర్మూజ్ జలసంధిలో ఈ 'టోల్ టాక్స్' గనుక అధికారికంగా అమలైతే దాని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది. ఇప్పటికే యుద్ధం కారణంగా పెరిగిన రవాణా ఖర్చులతో సతమతమవుతున్న షిప్పింగ్ సంస్థలపై ఇది పెను భారంగా మారనుంది. అంతిమంగా ఈ భారం ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు దారితీస్తుందని, ఇది అంతర్జాతీయ వాణిజ్యానికి కోలుకోలేని దెబ్బ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, ఇరాన్ ప్రతిపాదనపై అంతర్జాతీయ షిప్పింగ్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇలాంటి ఏకపక్ష వసూళ్లు అంతర్జాతీయ సముద్ర చట్టాలకు పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేసింది. ఇరాన్ తీరంలో ఇప్పటికే అనేక ట్యాంకర్లు నిలిచిపోవడంతో సరఫరా వ్యవస్థ స్తంభించిపోగా, ఈ కొత్త నిబంధన వివాదాన్ని మరింత జటిలం చేస్తోంది.

# ప్రజలకు అందుబాటులో నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలి: డాక్టర్ కృష్ణారెడ్డి





హైదరాబాద్, మార్చి 22 ( వాయిస్ టూ డే): సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎస్వీఎస్ మెడికల్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ శివం రోడ్డులో ట్రస్ట్ విజన్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవం జరిగింది. హైదరాబాద్ నగరంలో అత్యాధునిక కంటి వైద్య సేవలను అందించేందుకు "ట్రస్ట్ విజన్ ఐ హాస్పిటల్" శివం రోడ్ లోని మనోరమ గోల్డెన్ టవర్స్, 3వ అంతస్తు (రత్నదీప్ పైభాగం)లో ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. మహబూబ్ నగర్ ఎస్.వి.ఎస్. మెడికల్ కాలేజ్ చైర్మన్ డాక్టర్. కె. కృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ఈ కంటి ఆసుపత్రిని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్. కృష్ణ రెడ్డి మాట్లాడుతూ..."డాక్టర్ అంకిత మా ఎస్.వి.ఎస్. మెడికల్ కాలేజ్, మహబూబ్ నగర్ కు చెందిన విద్యార్థిని కావడం నాకు ఎంతో గర్వంగా ఉంది. ఆమె ఎంతో ప్రతిభావంతురాలు. తన అద్భుత ప్రతిభకు గాను గోల్డ్ మెడల్ కూడా అందుకుంది. ఇలాంటి ప్రతిభావంతురాలు అత్యాధునిక సదుపాయాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో కంటి సమస్యలకు ఉత్తమమైన వైద్య సేవలు అందించేందుకు "ట్రస్ట్ విజన్ ఐ హాస్పిటల్"ను ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని కొనియాడారు . 'సర్వేంద్రియానం నయనం ప్రధానం' అన్న మాట ప్రకారం కంటి ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఉంది" అని అన్నారు.

డాక్టర్. అంకిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు డాక్టర్. గోడా లక్ష్మి, డాక్టర్. అంకితకు నా కృతజ్ఞతలు," అని తెలిపారు. ట్రస్ట్ విజన్ ఐ హాస్పిటల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్య బృందంతో రోగులకు సమగ్ర కంటి వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉంది. అత్యాధునిక పరీక్షలు, చికిత్సలు ఒకే దగ్గర అందుబాటులోకి తీసుకురావడంతో కంటి ఆరోగ్య పరిరక్షణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పడమే ఈ ఆసుపత్రి లక్ష్యంగా పెట్టుకుంది. సమాజానికి నాణ్యమైన, అందుబాటు ధరలలో కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ "ట్రస్ట్ విజన్ ఐ హాస్పిటల్"ను ప్రారంభిస్తున్నట్లు డాక్టర్. అంకిత రాచూరి డాక్టర్. అభిషేక్ గుండవరం లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా సీజన్స్ హాస్పిటల్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్. జి. హరిచరన్ హాజరయ్యారు. అలాగే గౌరవ అతిథిగా వంశీధర్ హై స్కూల్ హైదరాబాద్, డైరెక్టర్ కె. ప్రభావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, ప్రముఖులు, స్నేహితులు, పలువురు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం హైదరాబాద్ ప్రధాన కార్యదర్శిగా పురుగుల ప్రశాంత్

సికింద్రాబాద్, మార్చ్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి): జాతీయ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శిగా పురుగుల ప్రశాంత్ ను నియమించారు. ఈ మేరకు లోయర్ ట్యాంక్ బండ్ వద్దగల అంబేద్కర్ భవన్లో సత్యనారాయణ అధ్యక్షతన జాతీయ అధ్యక్షుడు రాజు ఆదేశాల మేరకు మాజీ నగర అధ్యక్షుడు ఏ నవీన్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు దిశగా కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి సంస్థలను బలోపేతం చేసే దిశగా కమిటీలను నియమించాలన్నారు. అందులో భాగంగా నగర ప్రధాన కార్యదర్శిగా పురుగుల ప్రశాంత్, కోశాధికారిగా ఈసారి శ్రీనివాసు లను ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వెహికల్ స్కీంకు ప్రభుత్వం కేవలం వారం రోజులు గడువు మాత్రంమే ఇవ్వడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ గడువును పొడగించాలని జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సత్యనారాయణ, పి.ప్రశాంత్, ఏ.నవీన్, మద్దెల ప్రభాకర్, ఉత్తమ్ సుమన్, విజయ్, యం.ఆనంద్, శ్రీనివాస్, అరవింద్, గోపి, కె.వి.ఎస్.ఎస్. రాజు, యు.సచిన్, బి.చిన్నేశ్వర్, ఏ.సుదర్శన్ ,ప్రవీణ్, కే.వెంకట్ రమణ,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి వివేరా హోటల్ లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఫోటోతో కూడిన ఫోటోను.. బహుకరిస్తున్న భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ల దృశ్యం.

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి )



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లానీ సాధారణంగా పూల బొకేలు అందజేసి ఆహ్వానం

**– యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో ఆదివారం రోజు భువనగిరి పార్లమెంట్ వ్యాప్తంగా ఇటీవల పీఎం సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేయడానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మార్యాద పూర్వకముగా గవర్నర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసే ఆహ్వానం పలికారు.

# బడ్జెట్లో బీసీలకు అన్యాయం..

**బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్.....**



నాగారం, మార్చి 22(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం రూ: 3. 24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టి బీసీలకు మాత్రం కేవలం 12, 511 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయింపులు చేయడం అన్యాయం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. ఇదెక్కడి సామాజిక న్యాయమని ఈ వర్గానికి మీ ప్రభుత్వం న్యాయం చేసినట్లు అని ఆయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించారు. ఉప్పల్ నియోజకవర్గం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, 3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం 12,511 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని ఆవేదనను వ్యక్తం చేశారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టెట్ట ముంచిందని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ అని ఏ మూలకు ఇవి సరిపోతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ డిక్లరేషన్, బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం చేసారు.

ఎన్నికల ముందు ప్రజలకు 420 హామీలను ఇచ్చి గద్దెనిక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి వచ్చే ఎన్నికలలో కేవలం బీసీలే కాదు , నిరుద్యోగులు, మహిళలు, రైతులు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్, గొల్లూరి అంజయ్య, నేర్దం భాస్కర్, మాజీ కౌన్సిలర్ కైలాసపతి గౌడ్, లక్ష్మీనారాయణ, నేమూరి మహేష్ గౌడ్, నిరుద్యోగుల ఓయూ జేఏసీ కన్వీనర్ బిఆర్ఎస్వి నాయకులు జై కృష్ణ నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసులు సమావేశం పెట్టుకునే హక్కును హరిస్తున్న కూడా లంబాడాలు



నాగారం, మార్చి 22 ( వాయిస్ టుడే): ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) మహబూబాబాద్ జిల్లా సమావేశానికి హాజరవుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ గారిని అక్రమ అరెస్టును ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ సాగబోయిన పాపారావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన ఇన్నద మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులు స్వేచ్ఛగా జీవించే హక్కును భారత రాజ్యాంగం కల్పిస్తే అందుకు భిన్నంగా తెలంగాణలో లంబడోళ్ళ రాజ్యం నడుస్తుందా అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. లంబాడాలు అధికారం ఉందని, అధికారులు మా వాళ్లే అని కుట్రలు చేస్తూ ఆదివాసీ ఉద్యమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆదివాసులకు సమావేశాలు పెట్టుకునే హక్కు కూడా లేదనే విధంగా మహబూబాబాద్ పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల మండిపడ్డారు. తుడుం దెబ్బ జిల్లా కమిటీ సమావేశానికి హాజరవుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు బాబన్నను కూడా అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తక్షణమే పోలీసులు అరెస్టు చేసిన తుడుం దెబ్బ నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆదివాసి విద్యార్థులు ఆందోళన, పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.



## గాంధీనగర్‌లోని బేతెస్త చర్చ్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం

నాగారం, మార్చి 22( వాయిస్ టుడే):– కాప్రా డివిజన్ లోని బేతెస్థ చర్చి లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా మాజీ కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించి మాట్లాడుతూ బేతెస్త చర్చ్ ఆధ్వర్యంలో ఏర్పాటు ఈ ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంప్రారంభించిన వైద్య శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దైవ సేవతో పాటు పేద ప్రజల ఆరోగ్య రక్షణ కొరకు సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన చర్చి నిర్వాహకులు బ్రదర్ రిచర్డ్ వెస్లీని అభినందించారు. ఈ వైద్య శిబిరంలో పేరుగాంచిన ఆసుపత్రుల నుండి నిష్ణాతులైన వైద్యులచే గాంధీనగర్ పరిసర కాలనీల ప్రజలకు జనరల్, చెవి, గొంతు, ముక్కు,దంత,కంటి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. బేతెస్త చర్చ్ వ్యవస్థాపకులు కీ శే ఫాదర్ జాన్ వెస్లీ కూడా సామాజిక కార్యక్రమాలను చురుకుగా నిర్వర్తించే వారిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాప్రా డివిజన్ గాంధీనగర్ లోని బేతెస్త చర్చి నిర్వాహకులు బ్రదర్ రిచర్డ్ వెస్లీ ముఖ్య అతిథులు మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణిని, అతిథులు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ మహేష్, గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణలను ఘనంగా సన్మానించారు. గాంధీనగర్ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ల సహకారంతో ఈరోజు ఉచిత వైద్య శిబిరం ద్వారా గాంధీనగర్ పరిసర కాలనీల ప్రజలకు వైద్య సేవలు చేసే అవకాశం లభించిందని వారు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి గాంధీనగర్ మరియు పరిసర పేదప్రజలకు వైద్య సేవలు అందించిన చర్చి నిర్వాహకులు వేస్లీకి,

సహకరించిన వైద్యులు, వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలను గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి . సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాయక్ , గాంధీనగర్ వెల్ఫేర్, యూత్ అసోసియేషన్ల అధ్యక్షులు ఎన్ మహేష్, జి సత్యనారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులు–యూత్ అసోసియేషన్ ప్రతినిధులు తన్నీరు శ్రీహరి , జి రాజు, జి రామ్ చందర్, మనోజ్ కుమార్, గౌతమ్, రఘువీర్, గణేష్, కుమార్, ఆది జాంబవ అసోసియేషన్ ప్రతినిధులు, గాంధీనగర్ వాసులు పాల్గొన్నారు.



## భగత్ సింగ్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి రక్తదాన శిబిరం



శేరిలింగంపల్లి, మార్చి 22(వాయిస్ టుడే): భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి పీజేఆర్ స్టేడియంలో ఆదివారం రక్తదాన శిబిరం ఆర్గనైజర్ స్టీఫెన్ ఢ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుంట్ల కన్నారావు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, నియోజకవర్గ బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసి సామాజిక బాధ్యతను చాటుకున్నారు. అతిథులు రక్తదానాన్ని ప్రాణాలను కాపాడే గొప్ప సేవగా గుర్తుచేసి, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెరిపెట్టి రామరాజు, మోహన్ ముదిరాజ్, మారబోయిన అనిల్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు నరేంద్ర యాదవ్, మారబోయిని రవి యాదవ్, బొబ్బ నవతారెడ్డి, హోప్ ఫౌండేషన్ అధినేత కొండా విజయ్, బాక్సింగ్ కోచ్ గిరిబాబు, తుడి ప్రవీణ్ సీనియర్ పాత్రికేయులు పుట్టా వినయ్, కబీర్ కౌశల్, సుహాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరం యువతలో సామాజిక బాధ్యత మరియు సేవా భావన పెంపొందించడంలో ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచింది.

## శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించిన ప్రధాన అర్చకుడు పై చర్యలు తీసుకోవాలి

### బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ



యాదగిరిగుట్ట (వాయిస్ టుడే):జాతా శౌచం ఉన్నప్పటికీ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించి హిందూ ధర్మానికి విఘాతం కలిగించే వ్యవహరించిన యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన అర్చకుడు కాండూరి వెంకటాచార్యులు ముఖ్య అర్చకులు కాండూరి శ్రీనివాసచార్యులపై తగిన చర్యలు తీసుకోవాలని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ డిమాండ్ చేశారు ఆదివారం ఆయన పలు హిందూ సంఘాల నేతలతో కలిసి యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో జె భవాని శంకర్ కు ఈ మేరకు ఫిర్యాదు చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యాదగిరిగుట్ట దేవస్థానంలో ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్న కాండూరు వెంకటాచార్యులు శాస్త్రానికి ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపించారు కాండూరు వెంకటాచార్యులు సొంత పాలి బంధువైన కాండూరి భార్గవ్ కు శిశువు జన్మించగా హిందూ శాస్త్ర ప్రకారం శిశువు జన్మించిన రోజు నుండి ఆ కుటుంబానికి చెందిన వారికి జత శౌచం పది రోజులపాటు ఉంటుందని తెలిపారు ఈ సమయంలో ఆయన ఆలయానికి వెళ్లడం పూజలు చేయడం ఇతర ధార్మిక కార్యక్రమాలలో పాల్గొనడం చేయకూడదని తెలిపారు సొంత పాలుబంధు అయినప్పటికీ తాండూర్ వెంకటాచార్యులతో పాటు ముఖ్య అర్చకులు శ్రీనివాసచార్యులు కూడా ఆలయ సంప్రదాయాలకు విరుద్ధంగా ప్రవర్తించారని అన్నారు యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలలో వారు పాల్గొని సాంప్రదాయానికి విఘాతం కలిగించారని ఆరోపించారు ఈ విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడేందుకు ప్రయత్నించారని అన్నారు ఫిబ్రవరి 25వ తేదీన జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కాండూరు వెంకటాచార్యులు జాత శౌచం ఉన్నప్పటికీ నిర్వహించారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవుడికి సమర్పించే పట్టు వస్త్రాలను ఆయన మైలలోనే స్వయంగా పట్టుకున్నారని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులకు అధికారులకు మైలలో ఆశీర్వచనం చేశారని ఆరోపించారు ఆ తర్వాత జరిగిన రథోత్సవం సందర్భంగా కూడా ఆయన రథంపై ఎక్కి పూజలు నిర్వహించారని పూర్ణాహుతి చక్రస్నానం కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొన్నారు అని తెలిపారు ఇవన్నీ స్వయంగా జరిగాయని టీవీలలో అన్ని పత్రికలలో ఇవి వచ్చాయని చెప్పారు ఈ విధంగా శాస్త్ర విరుద్ధంగా ప్రవర్తించిన కాండూర్ వెంకటాచార్యులు ముఖ్య అర్చకులు కాండూరి శ్రీనివాసచార్యులపై తగిన చర్యలు తీసుకోవాలని తమ డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఇది హిందూ ధర్మాన్ని శాస్త్రాన్ని అవమానపరచడమేనని ఆయన ఆరోపించారు ఈ మొత్తం వ్యవహారంపై తగిన విధంగా విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు వీరిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఐఏఎస్ లేదా రిటైర్డ్ న్యాయమూర్తితో కమిటీ వేసి ఈ వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మేరకు తాము యాదగుట్ట దేవస్థానం ఈవోకు ఒక వినతి పత్రాన్ని అందజేశామని దీనిపై పరిశీలన చేసి తగు చర్యలు తీసుకుంటామని ఈవో హామీ ఇచ్చారని నల్ల రాధాకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట దళిత సంఘర్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్ద యుగంధర్ తెలంగాణ సీనియర్ సిటిజన్స్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ హనుమాండ్ల విష్ణు, టేకి రాజశేఖర్ విహెచ్పి నేత కొమ్మ గళ్ళ వెంకటేశ్వర్లు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల పరిరక్షణ సమితి కన్వీనర్ కనుకుంట్ల విజయకుమార్, బిజెపి నేత బొల్లం చంద్రమౌళి , మన్నెం నరసింహారెడ్డి తదితరులు ఆయన వెంట ఉన్నారు.



## కొడకండ్ల రామగిరి శర్మకు రాష్ట్రప్రభుత్వ ఉగాది పురస్కారం

హైదరాబాద్ బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మా దాయ శాఖల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హైదరాబాదు రవీంద్ర భారతిలో అధికారికంగా నిర్వహించే అర్చకుల, వేదపండితుల ఉగాది పురస్కారాలకు గాను కామారెడ్డి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భిక్కనూరు శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి (స్వయంభులింగ )మహా క్షేత్రం ఆనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ డైరెక్టర్/ కమీషనర్ ఎం.హనుమంతరావు చేతులమీదుగా ఉగాది రోజు ఉదయం రవీంద్ర భారతిలో జరిగిన పరాభవనామ సంవత్సర నూతన ఉగాది వేడుకల్లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్లు శ్రీనివాసరావు, కృష్ణవేణి, రీజనల్ జాయింట్ కమిషనర్ ఎం రామకృష్ణారావు, ఉప కమిషనర్ వినోద్ రెడ్డిలతో బాటు రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుండి వచ్చిన వేదపండితులు,అర్చకులు హాజరయ్యారు.



## పలువురి ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుడు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ నివాసం ( షాపూర్ నగర్) లో వివిధ సమస్యలపై వచ్చిన స్థానిక నియోజకవర్గ ప్రజల నుండి వారి వినతులను స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు అదేవిధంగా రంజాన్ పండగ పురస్కరించుకొని నియోజకవర్గానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు శ్రీశైలం గౌడ్ నివాసానికి పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు, 11 డిక్లరేషన్లు అన్ని మోసమే...

### ఈ బడ్జెట్ మొత్తం మోసపూరితమైన బడ్జెట్, తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ మార్చ్ 22(వాయిస్ టుడే ): భారతదేశ చరిత్రలో ప్రజలను ఇంత దగాపూరితంగా మోసం చేసే బడ్జెట్ ను ఎన్నడూ చూడలేదని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ మండిపడ్డారు.శంభీపూర్ లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కష్టాలు కన్నీళ్లు కూల్చివేతలు పేల్చివేతల పాలనగా మారిందన్నారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ అని తెలిపారు. బడ్జెట్లో పేదలకు రైతులకు మహిళలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. రైతు భరోసా పెంపుపై స్పష్టత ఇవ్వలేదు. రూ.15 వేల హామీ అవుతుందో లేదో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేకపోతున్నారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు కాలేదు, తులం బంగారం పేరుతో పేద మహిళలను మోసం చేస్తున్నారు. రెండు లక్షలు ఉద్యోగాలు రాజీవ్ యువ వికాసం పేరుతో యువతకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు నిలబెట్టుకోలేదన్నారు. ఎన్నికల హామీలో వృద్ధులకు రూ.4000 వికలాంగులకు రూ.6000 ఇస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పారు. ఈ బడ్జెట్ పూర్తిగా మోసపూరితమైనదని, అంకెల ప్రజలను మభ్యపెట్టే బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్ అని, ఇది డొల్ల బడ్జెట్ గోల్మాల్ బడ్జెట్ అని స్పష్టం చేశారు.దుండిగల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు మాట్లాడుతూ... బడ్జెట్ కేటాయింపుల్లో అన్ని వర్గాల ప్రజలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు కార్మికులు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల అందరికీ ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందని తెలిపారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్దాలు మోసాలతో నిండి ఉందన్నారు. టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దేశం అగ్రస్థానంలో నిలబెట్టామన్నారు కానీ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనలోకి నెట్టేసారని తెలియజేశారు. ఈ బడ్జెట్ ఉద్యోగులను పెన్షన్ ఇళ్లను పూర్తిగా నిరాశపరిచిందన్నారు. పిఆర్సి పై ఎలాంటి ప్రస్తావనలేదని ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. డొల్ల బడ్జెట్ గోల్మాల్ బడ్జెట్ ఈ బడ్జెట్ పూర్తిగా అంకెల ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మరియు మహిళలు పేదలు నిరుద్యోగులను నిరాశ చేసే బడ్జెట్ అని స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములో కేటాయింపులు లేవని అవినీతి ప్రాజెక్టులు మాత్రం భారి నిధులు కేటాయించారు అన్నారు. 2500 చేయూతలేదు పెన్షన్ పెంపు లేదు, నా బంగారం లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, రుణమాఫీ పై స్పష్టత లేదు, రైతులను మోసం చేశారని తెలియజేశారు.మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ అర్కల అనంతస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ ను మూడు భాగాలుగా చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. తాగునీటి సమస్యపై ప్రస్తావనలేదని, కొత్త కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా ఇప్పటివరకు కేటాయించలేదని, బడుగు బలహీన వర్గాలపై ప్రభావం దళితులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు మైనార్టీలకు ఈ బడ్జెట్ న్యాయం చేయలేదని, బడుగు బలహీన వర్గాల హక్కులను కాల రాసిన బడ్జెట్ అని తెలిపారు.

మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని భాగాల ప్రజలను మోసం చేసిందని పేదలకు రైతులకు మహిళలకు ఎలాంటి అన్యాయం జరగలేదని, గొల్ల కురుములకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో స్కీములు ప్రవేశపెట్టిందనీ, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ కానీ న్యాయం కానీ చేయలేదన్నారు. నాడు నేడు అప్పుల పై అవే తప్పుడు కూతలు, హామీలు ఎగ్గొట్టేందుకు అప్పులపై తప్పుడు ప్రచారం, నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేయడమే అసలు ఎత్తు, కాంగ్రెస్ ను తెలియకుండా ఉండేందుకు బిఆర్ఎస్ పై నిందలు, నాడు పదేళ్లలో 2.80 లక్షల కోట్ల అప్పు ఉండగా నేడు రెండున్నర ఇళ్లలో 3.75 లక్షల కోట్ల అప్పు, అంటే బిఆర్ఎస్ పదేళ్లలో చెప్పిన అప్పుల కన్నా రేవంత్ రెండున్నరేళ్లలో చేసిన అప్పు ఏకంగా లక్ష కోట్లు ఎక్కువ అని తెలియజేశారు.మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దగాకోరు ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని, ఒకటి కాదు రెండు కాదు మూడు బడ్జెట్ లు దళితులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు ఆన్యాయం చేశారన్నారు., దాంతోపాటు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ డిక్లరేషన్లు అన్ని మోసమే అని అతనే ఒక పెద్ద మోసకారని స్పష్టం చేశారు. నోట్ల కట్టలతో అధికారం తెచ్చుకున్న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో కూడా ఏం మాట్లాడాలో అతనికి తెలవదు మరియు అతను ఒక అపరిచితుడు అని చెప్పాడు. ఇంతటి దరిద్రుడు మన ముఖ్యమంత్రి ఉండడం మన దురదృష్టం, ఈరోజు మనం చూసుకుంటే ఒక్క వర్గానికి ప్రభుత్వం మొత్తం మోసం చేస్తుంది. తాండాలను గ్రామపంచాయతీ లుగా చేసిన ఘనత మా కేసీఆర్ , మళ్లీ వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, తెలంగాణ దేవుడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని చెప్పారు. ఈ బడ్జెట్ పూర్తిగా అంకెలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం మరియు మహిళలు పేదలు నిరుద్యోగులను వంచిన బడ్జెట్ అని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే స్కీములకు కేటాయింపులు లేవు, అవినీతి ప్రాజెక్టులకు మాత్రం భారీ నిధులు కేటాయించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదు, చదువుకునే విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ చేయలేదు, పేద ప్రజలకు ఇల్లులు ఇవ్వలేదు, రైతులకు రైతు భరోసా లేదు, మహిళలకు మహిళ పథకాలపై స్పష్టం లేదు, గత ఏడాది జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో కూడా ప్రజలకు మోసం చేశారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలపై కూడా స్పందన లేదు, ఆరోగ్య పథకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు, ఈ బడ్జెట్ ఉద్యోగులను పెన్షనర్లను పూర్తిగా నిరాశపరచిందన్నారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు కార్మికులకు ఈ బడ్జెట్ తీరని ద్రోహం చేసిందన్నారు. బడ్జెట్ ప్రసంగం మొత్తం అబద్ధాలు మోసాలతో నిండి ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మాదాస్ వెంకటేష్, ఎల్లుగారి సత్యనారాయణ, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కుంటి నాగరాజు, శంకర్ నాయక్, గోపాల్ రెడ్డి, భరత్ కుమార్, సుధాకర్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, మాజీ ఎంపీటీసీ మహేష్, నాయకులు శామీర్పేట్ రంగయ్య, ఈ శ్రీనివాస్, మాదాస్ నర్సింగ్ రావు, కుంట్ల నందు, మాదాస్ నవీన్, రంజిత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, యువ నాయకులు విష్ణు, శ్రీకాంత్ యాదవ్, ప్రవీణ్ నాయక్, భాను, సద్దాం, మరియు తదితరులు పాల్గొన్నారు.

## జీడిమెట్లలో ఘనంగా శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవాలు

కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర, శివ, వీరాంజనేయ ఆలయ 22వ వార్షికోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, డా. అవిజే జేమ్స్, బేకు శ్రీనివాస్, సిద్దనోల సంజీవరెడ్డి, మైసి శ్రీనివాస్, పండరి రావు, ప్రవీణ్ ముదిరాజ్ శ్రీనివాస్, సుజాత యాదవ్, జ్యోతి, తదితరులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వివక్షకు నిరసనగా.. 25న జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"

### టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి):- జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా ఈ నెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్-ఐ అండ్ పీఆర్ ఆఫీస్"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్ష చూపుతుందని చెప్పడానికి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనమని అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ళు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ వేయలేదని, పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు.ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 25న తలపెట్టిన "ఛలో హైదరాబాద్-ఐఅండ్ పీఆర్ ఆఫీస్" ఆందోళన కార్యక్రమంలో రాష్టవ్యాపితంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# సామాజిక మాధ్యమాల వ్యసనంలో చిక్కుకోవద్దు





## - స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కాసాని సీతామహాలక్ష్మి

హైదరాబాద్, మార్చి 22 (వాయిస్ టుడే): సామాజిక మాధ్యమాల వినియోగం అధికమవుతూ యువతను వ్యసనంలోకి నెడుతున్నదని, వ్యక్తిగత వివరాలను నిర్లక్ష్యంగా పంచుకోవడం వల్ల తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కాసాని సీతామహాలక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. రాధా రంగ మిత్రమండలి అధ్యక్షురాలు వంగవీటి ఆశా కిరణ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గవర్నర్ పేటలోని యూటీఎఫ్ హాల్లో బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గంగాపురం పద్మ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతులు ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలకు బలవకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటువంటి ఘటనలు కేవలం వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబాలపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతాయని తెలిపారు. సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితంగా ఉంచుకుని, దానిలో వ్యసనానికి లోనుకాకుండా జాగ్రత్తపడాలని యువతకు సూచించారు. ఇటీవల కాలంలో సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ ప్రొఫైళ్లు, ఆన్‌లైన్ బ్లాక్‌మెయిలింగ్ ఘటనలు పెరుగుతున్నాయని వారు హెచ్చరించారు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంచుకునే ముందు జాగ్రత్తగా ఆలోచించాలని సూచించారు. మహిళలు డిజిటల్ లిటరసీ పెంపొందించుకోవడం అత్యవసరమని, ప్రైవసీ సెట్టింగ్స్ ఉపయోగించడం ద్వారా తమ సమాచారాన్ని రక్షించుకోవచ్చని వివరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, హెల్ప్‌లైన్లు (1091, 181) గురించి అవగాహన కలిగి ఉండాలని, అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయడంలో వెనుకడుగు వేయకూడదని సూచించారు. తల్లిదండ్రులు కూడా యువత సోషల్ మీడియా వినియోగాన్ని గమనిస్తూ, వారికి సరైన మార్గదర్శనం ఇవ్వడం అవసరమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే ఇటువంటి మోసాలు, దాడులు తగ్గుతాయని అన్నారు. మహిళలు ఏకమై ఉంటేనే తమ సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనగలరని, సమాజంలో గౌరవం మరియు భద్రత పెరుగుతుందని కాసాని సీతామహాలక్ష్మి తెలిపారు. మహిళల సాధికారత కోసం చట్టపరమైన హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. వంగవీటి ఆశా కిరణ్ మాట్లాడుతూ మహిళలు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ముందుకు రావడం ద్వారా సమాజం నిజమైన అభివృద్ధిని సాధిస్తుందని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యం పెరిగితేనే సమానత్వ సమాజం నిర్మాణం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గంగాపురం పద్మ గౌడ్, అనురాధ గౌడ్, గవ్వల భరత్ కుమార్, మారేష్, లక్ష్మీసౌజన్య, సీహెచ్. పద్మ, సుజాత, అనిత, వసంత పద్మ తదితరులు పాల్గొన్నారు. ముగింపుగా వక్తలు "సాంకేతికత మనకు అవకాశాలు ఇస్తుంది... కానీ అవగాహన లేకపోతే అదే ప్రమాదంగా మారుతుంది. కాబట్టి జాగ్రత్తే రక్షణ" అని సూచించారు.



## గేదెలు కట్టివేసిన స్థలంలో చెట్లు నరికివేత -- కుటుంబంపై దాడి ఆరోపణ

పటాన్ చెరు : మార్చి 22(వాయిస్ టుడే): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలంలోని బచ్చిగూడం గ్రామంలో గేదెలు కట్టివేసిన చెట్లను అక్రమంగా నరికివేయడంతో పాటు కుటుంబ సభ్యులపై దాడి చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బచ్చిగూడం గ్రామానికి చెందిన నాయికోటి చంద్రయ్య (55), వృత్తిరీత్యా వ్యవసాయం మరియు పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు 17 గేదెలు ఉండగా, వాటిని గ్రామకంఠం నందు ఉన్న స్థలంలో గత 25 సంవత్సరాలుగా కట్టి వేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో, అదే గ్రామానికి చెందిన ఎరవ శేఖర్ రెడ్డి గేదెలు కట్టివేసిన స్థలం లో చెట్లను అక్రమంగా నరికివేయడంతో చెట్లు విరిగి గేదెలపై పడినట్లు బాధితుడు ఆరోపించాడు. చెట్లను ఎందుకు నరికి వేస్తున్నారని ప్రశ్నించగా, శేఖర్ రెడ్డి కర్రతో చంద్రయ్య మరియు అతని కుమారుడు రాజుపై దాడి చేయడానికి యత్నించాడని, అలాగే చంద్రయ్య భార్యపై దుర్భాషలాడుతూ కుటుంబ సభ్యులపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితుడు పటాన్చెరు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## బీసీల డిమాండ్లపై ప్రధానిని కలుస్తాం: కృష్ణయ్య



కాచిగూడ: బీసీల డిమాండ్ల సాధనకు దిల్లీలో ప్రధాని నరేంద్రమోదీని కలువనున్నట్లు బీసీ ఐకాస ఛైర్మన్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. ఆదివారం కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు అరుణ్కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన 28 బీసీ సంఘాల దిల్లీ సన్నాహక సమావేశం జరిగింది. కృష్ణయ్య మాట్లాడుతూ..కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, ఒడిశా, యూపీ, దిల్లీ, ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘాల నేతలు ప్రతినిధి బృందంలో ఉంటారన్నారు. 30, 31 తేదీల్లో దిల్లీలో బీసీల డిమాండ్లపై నిర్వహించనున్న సదస్సులకు పలువురు కేంద్ర మంత్రులు, ఆయా రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, అఖిల పక్ష నేతలు హాజరవుతారని ప్రకటించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి రూ. 2 లక్షల కోట్లతో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ప్రకటించాలని కోరారు. సమావేశంలో నీల వెంకటేశ్, అంజి, రాజేందర్, అనంతయ్య, సతీష్, చంద్రశేఖర్, రాజేశ్‌యాదవ్, పృథ్వీగౌడ్ పాల్గొన్నారు.

# గ్రామస్థాయి కార్యకర్తకు దేశస్థాయిలో గుర్తింపు

# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం





## - తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- గ్రామస్థాయి కార్యకర్తకు దేశస్థాయిలో గుర్తింపు ఉంటుందని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అధ్యక్షతన..భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు వివేరా హోటల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని..కాంగ్రెస్ పార్టీ దేశ చరిత్రలో రాష్ట్ర చరిత్రలో జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరై జిల్లా కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేస్తూ నూతన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతకు కాంగ్రెస్ కార్యకర్తలకు ఉత్సాహాన్ని నింపడం కోసం, కష్టపడ్డ కార్యకర్తలకు ఎంతటి ఉన్నత స్థాయి పదవి అయినా కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమన్నారు. ప్రస్తుతం అవకాశం వచ్చిన జిల్లా కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, దేశంలో బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను మతతత్వ వాదులతో రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని ప్రజల మధ్యలకు తీసుకువెళ్లి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేసేంతవరకు పోరాటం చేయాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావడం కోసం మీకు వచ్చిన బాధ్యతలను పనిచేసే సమచితంగా జిల్లా సాయి బ్లాక్ సాయి మండల స్థాయి పట్టణ స్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధి కోసం హర్నిషాలు కృషి చేయాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ఎవరైనా ఒక్కసారి గెలవగానే అదే తన గొప్పతనం అనుకోవద్దని, మున్సిపల్ చైర్మన్ అయినా గ్రామ సర్పంచ్ అయినా వార్డు కౌన్సిలర్ అయిన ప్రజలతో గెలుపొందిన తర్వాత తిరిగి మరల ఐదేళ్ల తర్వాత గెలవడమే అతని యొక్క పనితనానికి నిదర్శనమన్నారు. ఒక్కసారి గెలవగానే ప్రజలకు స్పందించకపోవడం,ప్రజలు ఫోన్లు చేసిన లేపకపోవడం, ప్రజలు ఇంటి దగ్గరికి వస్తే ప్రతినిధులు లేరని చెప్పడం, కార్యకర్తలు ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు అహంకారంగా వ్యవహరించడం, ఇది పార్టీకి అటు ప్రభుత్వానికి కార్యకర్తలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని, వ్యక్తిగా గెలిచిన ప్రజాప్రతినిధి బాధ్యతగా వ్యవహరించి, ప్రజలతో ఓట్లు పొందామని చామల కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్,భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ శ్రీనివాసరావు, పల్లె శ్రీనివాస్, జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు మోత్కూర్ మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మున్సిపల్ కౌన్సిలర్లు గ్రామ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సాయిబాబా నగర్‌లో నూతన కమిటీ ఎన్నికలు అధ్యక్షుడిగా ఏలేటి వెంకట్ రెడ్డి విజయం

కుత్బుల్లాపూర్ మార్చ్ 22 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి సాయిబాబా నగర్ లో నూతనంగా జరిగిన కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల్లో మరియు శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్ కమిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏలేటి వెంకట్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గా గజానంద్ మరియు ఉపాధ్యక్షులుగా రాజి రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి నూతన కమిటీ కాలని అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలనీ కాలనీ నూతన కమిటీ సభ్యుల ను కోరిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి. ఈ కార్యక్రమంలో నాగదీప్ గౌడ్,దేవరాజ్,భరత్,విజయందర్ రెడ్డి, నాగేష్, సోమశేఖర్, నారాయణ, సూర్యకాంత్, ఇంద్రారెడ్డి, చందర్, సత్యనారాయణ, ఈశ్వర్, పరశురామ్, అరుణ్, ప్రభాకర్, మహేష్, బాలరాజు, కరణ్, గౌరీష్, శివ, శుభమ్, అక్షయ్, సూర్య, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## "మా భగవతి విశాల్ జాగరణ్" ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన

### డిజిపి, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్

హైదరాబాద్, మార్చి 22: "మా భగవతి విశాల్ జాగరణ్" ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధనం అని, ఇది భక్తులు దివ్యమాతతో అనుసంధానం కావడానికి, ఆధ్యాత్మిక ఎదుగుదలను పొందడానికి సహాయపడుతుందని, దేవత పట్ల భక్తిని మరియు కృతజ్ఞతను వ్యక్తపరచడానికి, శాంతియుత, సంపన్నమైన జీవితం కోసం ఆమె ఆశీర్వాదం కోరడానికి ఒక మార్గమని తెలంగాణ డిజిపి, డైరెక్టర్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శిఖా గోయల్ తెలిపారు. సనాతన సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా, దైవిక రక్షణ, కుటుంబాల ఆశీర్వాదం కోసం ప్రేమ, కరుణ, భక్తి, ధర్మం వంటి విలువలను పెంపొందించేందుకు హైదరాబాద్, నాంపల్లి, ఎక్షిబిషన్ గ్రౌండ్స్ లో శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ మా వైష్ణో దేవి మాత కు అంకితం చేస్తూ "మా భగవతి విశాల్ జాగరణ్" ను అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శిఖా గోయల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, మాట్లాడుతూ జాగరణ్ ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించి, మనస్సును మరియు ఆత్మను శుద్ధి చేస్తుందిని అన్నారు. మా వైష్ణో దేవి మాతా జాగరణ్ మండల్ హైదరాబాద్ కోర్ కమిటీ సభ్యులు రామ్ కిషన్ అగర్వాల్, అంజనీ కుమార్ అగర్వాల్, రాకేష్ నర్సింగ్‌పురియా, సంజయ్ అగర్వాల్, ధీరజ్ అగర్వాల్, మనీష్ అగర్వాల్, పురుషోత్తం అగర్వాల్, ముఖేష్ అగర్వాల్, రాకేష్ జలాన్, ,సూర్యకమల్ జి పుత్రా, అంజనీ కుమార్ సరోగి, ల నేతృత్వంలో జరిగిన ఈ "మా భగవతి విశాల్ జాగరణ్" ను జమ్మూ - కాట్రా లోని మాత వైష్ణవ దేవి మందిర్ పూజారి లోకేష్ జి మహారాజ్ ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు పాల్గొని తల్లి భగవతి ఆస్థానంలో అఖండ జ్యోతి, మహాసభ, అతీంద్రియ దర్శనం, భజన గంగా, మాత నిధి, తారా రాణి కథ, ఆర్తి, మహా ప్రసాదం, ఖజానా వంటివి స్వీకరించారు. జోధ్‌పూర్ కు చెందిన ప్రముఖ జాతీయవాద గాయకుడు ఛోటూ సింగ్ రావ్నా న్యూఢిల్లీ కు చెందిన ప్రముఖ భజన గాయకుడు సుమిత్ సైని, హైదరాబాద్‌కు చెందిన గాయకుడూ భజన సామ్రాట్ మురారి దహిమా ఉత్సాహభరితమైన భక్తి వాతావరణంలో మాతా భగవతి ని స్తుతిస్తూ పాడిన భజనలు మరియు కీర్తనలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతిలో ముంచ్చేతాయి. ఈ కార్యక్రమంలో జాంబాగ్ మాజీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, రాజస్థాన్ ప్రగతి సమాజ్ ప్రధాన కార్యదర్శి గోవింద్ నారాయణ్ రాతి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కరోడీమల్ నర్సింగపూరియా తదితరులు పాల్గొన్నారు.



## పండిత్ దీనిదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్

### - కూకట్పల్లిలో రెండు రోజుల శిక్షణ శిబిరం ముగింపు

కూకట్ పల్లి : మార్చి 22(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిత్ దీనిదయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా ముగిసింది. ఈ రెండు రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అబ్రోగేషన్ అఫ్ ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ బాన్ వంటి కీలక నిర్ణయాలను అమలు చేసి, జమ్ము కాశ్మీర్‌ను భారతదేశంలో సంపూర్ణంగా విలీనం చేసినట్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా బీజేపీ మేనిఫెస్టోలో ఉన్న వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చిందని కొనియాడారు.

అలాగే బూత్ అధ్యక్షులు కొత్త ఓటర్లను ఎలా చేర్చుకోవాలి, ప్రజలకు ఎలా అందుబాటులో ఉండాలి అనే అంశాలపై సూచనలు ఇచ్చారు. రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్స్ లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కష్టపడి పనిచేస్తే ప్రజల మద్దతు తప్పకుండా లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి టికెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈసారి తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మరియు కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు, ఓఎస్ రెడ్డి తదితరులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పద్మయ్య, శ్రీకర్ రావు, మహేందర్, వినోద్ తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుమ్మరులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**- అన్ని రంగాల్లో కుమ్మరులు రాణించాలి: డాక్టర్ ఆకారపు రాజగోపాల్**

**-రంగశాయిపేటలో ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు**

వరంగల్( వాయిస్ టుడే) మార్చి 22: కుమ్మరులు ఆర్థికంగా,రాజకీయంంగా ఎదగాలని, అన్ని రంగాల్లో కుమ్మరులు రాణించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆకారపు రాజగోపాల్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని రంగశాయిపేటలో శ్రీ శాలివాహన(కుమ్మరి) డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక సంఘం భవనంలో ఆదివారం శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఆకారపు రాజగోపాల్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆవునూరి రవి కందికొండ మోహన్ తో కలిసి శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ దేశానికి పరిపాలించిన చక్రవర్తుల్లో శాలివాహన చక్రవర్తి పాత్ర ప్రాధాన్యత సంతరించుకుందని, శాలివాహన శకంతో శక పురుషుడిగా శాలివాహన చక్రవర్తి చరిత్ర పుటల్లో నిలిచారాని అన్నారు. శాలివాహన చక్రవర్తి ధైర్యసాహసాలు, ప్రజల పట్ల నిబద్ధత, న్యాయపాలన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. సమాజ అభివృద్ధికి ఐక్యత ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత అన్ని రంగాలలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కుమ్మరి సమాజం తమ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ ఆధునిక రంగాల్లో కూడా అభివృద్ధి సాధించాలని సూచించారు. అనంతరం డా. రాజగోపాల్ ను సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి ఆవునూరి కుమారస్వామి, కార్యవర్గ, సర్వ సభ్యులు ఆవునూరి మల్లేశం, ఆవునూరి రాజ్ కుమార్, సముద్రాల రాజు, ప్రకాష్, కందికొండ ముఖేష్, కొన్నే మల్లేశం మరియు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరి శారదా పీఠాదీశ్వర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): కర్ణాటకలోని శ్రీశ్రీశ్రీ శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతి అనంత శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి 76వ జయంతి ఉత్సవాల్లో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీ శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ నిర్వహించిన పలు ప్రత్యేక పూజల్లో సంజయ్ కుమార్ పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.పీఠాధిపతి జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విధుశేఖర భారతి స్వామీజీ నిర్వహించిన సహస్ర నారికేళ హవనం మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో కూడా కేంద్ర మంత్రి పాల్గొన్నారు.సహస్ర నారికేళ హవనం యజ్ఞం ప్రాసస్త్యం గురించి శృంగేరి పీఠం పూజారులు మంత్రికి వివరించారు.శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ తన స్వహస్తాలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కు సహస్ర నారికేళ హవనం మహాయజ్ఞం తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం బండి సంజయ్ శృంగేరి శారదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శృంగేరి పీఠ తెలంగాణ బాధ్యులు వ్యాసోజల రాధాకృష్ణ శర్మ పాల్గొన్నారు.



## నర్మెట్టకు తరలిన “మానకొండూర్” రైతులు

మనకొండూరు,మార్చి 22(వాయిస్ టుడే):నర్మెట్టలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు మానకొండూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు,మహిళలు తరలి వెళ్లారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించే సీఎం బహిరంగ సభకు పెద్ద ఎత్తున రైతుల సమీకరణకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను ఏర్పాట్లు చేసింది.వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే ప్రారంభోత్సవం,బహిరంగ సభలో పాల్గొనేందుకు టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశం మేరకు మానకొండూర్ మండలం చెంజర్ల, ఖాదర్గూడెం, గంగిపల్లి, అన్నారం, మానకొండూర్, వెల్ది ఉటూర్, ఈదులగట్టెపల్లి,గట్టుదుద్దెనపల్లి గ్రామాల రైతులు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. శంకరపట్నం మండలం తాడికల్, మొలంగూర్, అంబాలపూర్, మెట్పల్లి, గద్దపాక,కాచాపూర్,ఆముదాలపల్లి, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల రైతులు, తిమ్మాపూర్ మండలం అల్గునూర్, మన్నెంపల్లి, పోలం పల్లి,మొగిలిపాలెం, పర్లపల్లి,నల్లగొండ,నుస్తులాపూర్,రేణికుంట గ్రామాల రైతులు, గన్నేరువరం మండలం పారువెల్ల,ఖాసీంపేట,మైలారం, మాదాపూర్,హనుమాజిపల్లి, గోపాలపూర్, జంగపల్లి,గునుకుల కొండాపూర్ గ్రామాల రైతులు,బెజ్జంకి మండలం బెజ్జంకి, వడ్లూరు, తోటపల్లి, కల్లేపల్లి గ్రామాల రైతులు,ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల, పెద్ద లింగాపూర్, గాలిపెల్లి,ఇల్లంతకుంట గ్రామాల రైతులు తరలి వెళ్లారు. ఆర్టీసీ బస్సుల్లో రైతుల తరలింపును ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షించారు.

# మల్లయ్య హత్యపై సమగ్ర విచారణ జరపాలి





**-- కుట్రదారులను అరెస్ట్ చేయాలి**

**సహకరించిన స్టేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి -- కుటుంబాన్ని ఆదుకోవాలి**

**- రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్**

మార్కాపురం, మార్చి 22 (వాయిస్ టుడే) : మార్కాపురం మండలం ఇడుపూరు గ్రామానికి చెందిన సంకుల మల్లయ్యను ఈ నెల 20వ తేదీ శుక్రవారం ఉదయం దారుణంగా హత్య చేసిన ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్, ప్రకాశం ఉమ్మడి జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. అనంతరం మార్కాపురం లోని జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా కాపు సంఘ నాయకులు సుమారు 100 మంది సమావేశమై, ఈ ఘటనపై చర్చించారు.

**ప్రధాన డిమాండ్లు:**

1. సంకుల మల్లయ్య హత్యపై సమగ్ర విచారణ జరపాలి
2. కుట్రదారులను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలి
3. కుట్రదారులకు సహకరించిన పోలీస్ స్టేషన్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి
4. మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

డిమాండ్లు నెరవేర్చని పక్షంలో మార్కాపురం లేదా మల్లయ్య స్వగ్రామం ఇడుపూరులో నిరసన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు.

సుబ్బారాయుడు, ఆకుల గిరిబాబు, బాలకోటయ్య, సంకుల మల్లిఖార్జునరావు, భగవాన్, పసుపులేటి శ్రీనివాసరావు, కంభం వెంకటరమణరావు, చేబ్రోలు నాగేశ్వరరావు, రాజా రమేష్ బాబు, మేడిద రంగస్వామి, నరసింహారావు, ఎన్.వి. సురేష్ బాబు, పెన్నిబోయిన శ్రవణరావు, పిచ్చయ్య, ఖాసీం, ఇనుపగోళం వెంకటేశ్వర్లు, కాశీ రామ్, ఇమ్మడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## జల సంరక్షణ కోసం ప్రజలు నడుంబిగించాలి

**నీటి ఎద్దడి శాశ్వత నివారణ చర్యలు ప్రజల చేతుల్లోనే**

**వర్షపు నీరును ఒడిసి పట్టండి**

**ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయండి**

**కరీంనగర్ నగర మేయర్ కొలగని శ్రీనివాస్**

కరీంనగర్, మార్చి 22(వాయిస్ టుడే): వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితులు ఉన్నాయని,జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని,నీటి ఎద్దడి శాశ్వత నివారణ జల సంరక్షణతోనే సాధ్యమని,నీటిని సంరక్షించే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందని నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ముందుగా సుజలాం సుఫలాం అనే గోడ ప్రతులని ఆవిష్కరించి మాట్లాడారు. ఎండాకాలం త్రాగునీరు లేక ఎంతోమందిప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో వాన నీరు వృధాగా పోతున్న దానిని ఒడిసిపట్టుకోవాలనే ఆలోచన చేయకపోవడంతోనే,నేడు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు.నగరంలో ప్రతి ఒక్కరు తమ ఇంటిలో కచ్చితంగా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని అన్నారు. వ్యవసాయ భూముల్లో కూడా ఇంకుడు గుంతలు ఉంటే సాగునీరుకు ఇబ్బందులు ఉండమన్నారు.మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ పొలాలలో ఎండిపోయిన బోరు భావి చుట్టు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవచ్చునని,గుట్టల చుట్టు,బీడు భూముల చుట్టు కాంటూరు కంధకాలు త్రవ్వుకోవాలని,ప్రతి గ్రామంలో వాగుకు అడ్డంగా వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకోవటం వలన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత తీరు తుందని అన్నారు.సర్వో దయ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కలుషిత నీరు త్రాగడం వలన లక్షలాది మంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారని,చాలా మంది చిన్న పిల్లలుచనిపోతున్నారని,జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో66 వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, మానేరు పర్యావరణ సమితి బాధ్యులు గంజి స్వరాజ్యబాబు,సామ నారాయణ, కొమురవెల్లి వెంకటేశం,గంగిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

## రైతు మహాగర్జన సభ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి



కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): పట్టణంలో ఏప్రిల్ 28 న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే రైతుల మహాగర్జన సమరభేరికి ఆహ్వానిస్తూ మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రైతు మహా గర్జన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు,బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, ఆసిఫ్ నగర్ గ్రామ సర్పంచ్ పెంచాల ఆంజనేయులు,రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.




## జీవన నైపుణ్యాలు విజయానికి సోపానాలు

కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలంలోని నగునూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు ఉదయం శ్రమదాన కార్యక్రమంలో గ్రామంలోని పలు వీధులను,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ మరియు క్రీడా మైదానంలో గల పిచ్చి మొక్కలను చెత్తా చెదారాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించి శుభ్రపరిచారు.అనంతరం మధ్యాహ్న కార్యక్రమంలో శాతవాహన విశ్వ విద్యాలయం తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను రోజువారి సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన సామాజిక మానసిక నైపుణ్యాలనే జీవన నైపుణ్యాలని తెలియజేశారు.స్వీయ అవగాహన, సృజనాత్మక ఆలోచన,నిర్ణయాలు తీసుకోవడం,ఒత్తిడిని ఎదుర్కోవడం, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా విజయం సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి.సాగర్,బైరం మహేష్,ఎన్. శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఒకినోవ స్పోర్ట్స్ అకాడమీకి 35 ఏళ్ల సేవ -- ఘనంగా వేడుకలు





వేములవాడ, మార్చి 22: (వాయిస్ టుడే) : వేములవాడ పట్టణ కేంద్రంలో ఒకినోవ స్పోర్ట్స్ అకాడమీ 35వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా కరాటే శిక్షణ అందిస్తూ వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 50 వేల మంది విద్యార్థులకు కరాటే శిక్షణ ఇచ్చామని, ఇందులో ప్రముఖ స్టంట్ మాస్టర్ సయ్యద్ మన్నన్ గారు మరియు ఇతర కరాటే మాస్టర్స్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఒక లక్ష మంది విద్యార్థులకు కరాటే శిక్షణ అందించడమే తమ లక్ష్యమని, ఆ దిశగా అకాడమీ మరింత విస్తరణకు కృషి చేస్తోందని ఆయన తెలిపారు. కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని వివరించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువతకు క్రీడలు, ముఖ్యంగా మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని తెలిపారు. ఇది స్వీయ రక్షణకు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి కూడా దోహదపడు తుందని చెప్పారు. ఈ వేడుకల సందర్భంగా కరాటే ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు, యువత చూపిన నైపుణ్యం ప్రేక్షకులను అలరించింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. అకాడమీకి సేవలందించిన కోచ్‌లు, మాస్టర్స్‌ను సత్కరించడం జరిగింది. క్రీడల అభివృద్ధికి ఒకినోవ స్పోర్ట్స్ అకాడమీ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ముగింపులో డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ “క్రీడలే ఆరోగ్యానికి ఆధారం... కరాటే ప్రతి యువకుడికి అవసరం” అని పిలుపునిచ్చారు.

# భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా 2కే రన్




**సామ్రాజ్యవాదం,మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఐక్యంగా ఉద్యమించాలి**

**డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉండాలి**

**ఎస్ఎస్ఐ జిల్లా మాజీ నాయకులు మిల్కూరి వాసుదేవరెడ్డి**

కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని గీత భవన్ చౌరస్తా నుండి భగత్ నగర్ లోని భగత్ సింగ్ విగ్రహం వరకు 2కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు మిల్కూరి వాసుదేవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడు అన్నారు.నేటి పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద శక్తులు తమ ఆధిపత్యాన్ని పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, కార్పొరేట్ దోపిడీ ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద శక్తులు ప్రజలను మతాల పేరుతో విభజించి సామాజిక ఐక్యతను దెబ్బతీస్తున్నాయని తెలిపారు.ఈ పరిస్థితుల్లో యువత ఐక్యంగా నిలబడి సెక్యులర్ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు మానవాళికి వినాశనమే తెస్తాయని,అమాయక ప్రజల ప్రాణాలు బలి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో యువత ముందుకు రావాలని,శాంతి, సమానత్వం,సామాజిక న్యాయం కోసం పోరాటం చేయడం ద్వారా మాత్రమే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు యువత భవిష్యత్తును పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉద్యోగాల కల్పనలో వైఫల్యం కారణంగా యువతలో నిరాశ పెరుగుతోందని అన్నారు.అదే సమయంలో డ్రగ్స్, గంజాయి,బెట్టింగ్ యాప్స్ వంటి చెడు వ్యసనాలు యువతను దారి తప్పిస్తున్నాయని,ఇవి సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని హెచ్చరించారు. యువత తమ హక్కుల కోసం పోరాట పంథాను ఎంచుకుని సామాజిక మార్పుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్-ఎస్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తించి అన్యాయాలపై ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యా రంగంలో పెరుగుతున్న వాణిజ్యవాదం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. మతోన్మాదం,అసమానతలు, అన్యాయాలపై విద్యార్థులు గట్టిగా స్పందించి భగత్ సింగ్ చూపిన పోరాట మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్,సహాయ కార్యదర్శులు అశోక్,అరవింద్,జిల్లా కమిటీ సభ్యులు రమేష్,కృష్ణ నాయకులు ప్రకాష్, సాయి,చందు కిట్టు నితిన్ అజేయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బోఘేశ్వర్,జిల్లా కమిటీ సభ్యులు సందేశ్,రక్షక్, నరేష్,రోహిత్ పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

**విద్య, వైద్య రంగాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చి దేశ సంపదను కార్పొరేట్లకు, బహుళ జాతి సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని,ఐక్య ఉద్యమ పోరాటాలతో ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మానకొండూరు పార్టీ మండల కమిటీ సమావేశం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశంలో ఆర్థిక అసమానతలు పెంచి పోషిస్తున్నారు అన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక, విత్తన,విద్యుత్ చట్టాలు తెచ్చిందని, బహుళ జాతి సంస్థలకు ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించారన్నారు. రైతాంగాన్ని భూమి నుండి వేరు చేసే కుయుక్తులు పన్నుతుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలే అన్నారు.మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తెచ్చారని ఇది ముమ్మాటికి వ్యవసాయ కూలీల కడుపు కొట్టే చట్టమన్నారు.యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఒకపక్క పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో గ్రామీణ ప్రాంత పేద,మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని,పేదరికం,ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయన్నారు. వ్యవసాయ కూలీలకు పని దినాలు పెంచి,కనీస కూలీ 600 కు పెంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు, వాగ్దానాలు చేసిందన్నారు.ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టబద్ధత కల్పిస్తే మహిళలకు నెలకు 2500,ఆసరా పెన్షన్స్,వికలాంగుల పెన్షన్స్ పెరుగుతాయని,రైతు భరోసా ఎకరాకు 15000,వ్యవసాయ కూలీలకు 15000, తులం బంగారం,4000 నిరుద్యోగ భృతి, విద్యార్థినులకు స్కూటీలు,ఆటో అన్నలకు 12000 సహాయం,అన్ని పంటలకు క్వింటాల్కు 500 బోనస్ లు ప్రజలకు హక్కుగా మారుతుంది అన్నారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గించారన్నారు.విద్య వైద్య రంగాలకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద,మధ్యతరగతి కష్టజీవులు,కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చాతరాజు భద్రయ్య,మండల కమిటీ సభ్యులు శ్రీరాముల నారాయణ,ఎండి గోరేమియా,పప్పు నారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సమర్థ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల విశ్వాసం పెరుగుతుంది

**సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్**



కరీంనగర్,మార్చి 22(వాయిస్ టుడే): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతమైన ప్రజా పాలనను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ విభాగం నాయకుడు సుతారి లక్ష్మన్ బాబు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఇతర మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ సమన్వయంతో రాష్ట్ర ప్రగతికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉద్యోగ నోటిఫికేషన్లు, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం వంటి పథకాలు ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం,రుణ మాఫీతో పాటు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు."రైతు భరోసా" కింద రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ద్వారా రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధత స్పష్టమైందన్నారు. మూడు విడతల్లో రూ.9000 కోట్ల పెట్టుబడి సాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సహించలేని ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.అయితే ప్రజలు వాటిని పట్టించుకోవడం లేదని, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన మద్దతే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలుకుతూ,ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా కేంద్రిత పాలన కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు

**- 4వ రోజు పూజలు**

వేములవాడ, మార్చి 22 (వాయిస్ టుడే); రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 4వ రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు.శ్రీ రామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు.ఈ రోజు సాయంత్రం 4:30 గంటలకు శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు.అలాగే రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమా ల్లో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంత పూజలు నిర్వహించి దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.




## భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు

కరీంనగర్,మార్చి22(వాయిస్ టుడే): సర్వ వైదిక సంస్థానం వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్రీ భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డు గ్రహీత ప్రభాకర్ శర్మను ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల యజ్ఞ వరాహ స్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు.మొదటగా వరాహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భాష్యం విజయ సారథి సంస్కృతంలో రాసిన సుమారు 100 పుస్తకాలను సంస్కృతంలో ఒకే పుస్తక రూపంలో ముద్రించారు.ఈ పుస్తకాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ నాకు రాజకీయ బిక్షను ప్రసాదించిన ఒక గొప్ప మహా ఆధ్యాత్మికవేత్త భాష్యం విజయసారథి అనివారి ఆశీస్సులతో పాటు యజ్ఞ వరాహ స్వామి చల్లని చూపుతో ఓటమెరుగకుండా ఇప్పటివరకు నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచానని ఇప్పటికీ ఎప్పటికీ వారి ఆశీర్వాదం తనకు ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు.వారు బతికుండగా.ఎల్లప్పుడూ యజ్ఞ వరహక్షేత్రం అభివృద్ధి మాత్రమే కోరుకునే వారని గుర్తు చేసుకున్నారు.ఈ ఆలయానికి చేరుకునే మార్గాన్ని భాష్యం విజయసారథి మార్గ్ గా నామకరణం తన చేతుల మీదుగా నామకరణం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా నగరంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల యందు నిర్మించే కళా వేదిక ముందు వారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. వారి పేరు మీద మెమోరియల్ అవార్డు తీసుకుంటున్న ప్రభాకర్ శర్మకు శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్,బారాస నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, యజ్ఞవరహా స్వామి ఆలయ అర్చకులు.భక్తులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవం

పిట్లం,మార్చి 22 (వాయిస్ టుడే): పిట్లం ఆర్యవైశ్య మహిళా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మహాశక్తి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు,భక్తి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం "ఛలో భాగ్యనగర్" కార్యక్రమానికి పిలుపునిస్తూ ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిల్లాలని నినదించారు.సమాజ అభివృద్ధికి ఐక్యతే బలమని, ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాలని వారు పేర్కొన్నారు.

## ఛలో నర్మెట్ట రైతు ఉత్సవాలకు రైతులు




పిట్లం,మార్చి 22( వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా పిట్లం మండలం నుంచి నర్మెట్టలో నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలకు రైతులు,కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా బయలుదేరారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు మద్దతుగా పెద్ద సంఖ్యలో వాహనాల్లో తరలివెళ్లారు.రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తూ,సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,మండల వ్యవసాయ అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## మురుగు కష్టాలకు చెక్.. డ్రైనేజీ పనులు ప్రారంభం

కోనరావుపేట, (వాయిస్ టుడే) మార్చి 22 : కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామ 7వ వార్డులో ఏళ్ల తరబడి నెలకొన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి అడుగు పడింది. ఆదివారం వార్డు పరిధిలోని నేవూరి దేవరాజు ఇంటి పరిసరాల్లో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ వంకాయల గౌతమి పాలకవర్గంతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంకాయల గౌతమి మాట్లాడుతూ.. "గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం. పారిశుద్ధ్య మెరుగుదలకు, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మా పాలకవర్గం ఎల్లప్పుడూ ముందుంటుంది. పెండింగ్‌లో ఉన్న మిగతా సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరిస్తాం" అని పేర్కొన్నారు.

## తరలివచ్చిన నాయకులు, సంఘ సభ్యులు

కోనరావుపేట,మార్చి 22( వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఆదివారం శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక కుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి కులస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ, శాలివాహన చక్రవర్తి పరిపాలన మరియు ఆయన అందించిన స్ఫూర్తిని కొనియాడారు. కుల బాంధవులందరూ ఐకమత్యంతో ఉండి, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక రాజకీయ నాయకులు, కుల సంఘం ప్రతినిధులు,పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం 23 మార్చి 2026

## డంపింగ్ యార్డ్ తరలించకుంటే రానున్న రోజులలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది

**– సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్**



హుజురాబాద్ మార్చి 22 (వాయిస్ టుడే): ఆదివారం రోజు హుజురాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని సిర్సపల్లిలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ పై సామాజిక వ్యక్త , జెన్పాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ తీవ్రంగా ధ్వజమెత్తారు. డంపింగ్ యార్డ్ తరలించాలి, రాజకీయ నాయకులు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి తప్ప, పదవులే లక్ష్యంగా పని చేయకూడదని హితవు పలికారు. ఈ ప్రాంతంలో పదవులు అనుభవించిన నాయకులు అందరికీ, అనుభవిస్తున్న నాయకులందరికీ ప్రజలకు పర్యావరణంతో ముప్పు చేపడుతుందని తెలుసు, అయినప్పటికీ కూడా నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తరలింపుపై మొట్టమొదటిగా దిక్కర స్వరం వినిపించి, మా ప్రాంతానికి ముప్పు చేకూర్చకుండానే ప్రతి ఒక్క నాయకునికి తెలిపిన మా ప్రాంత బిడ్డ సబ్బని వెంకట్ కు మేమంతా అండగా ఉంటామని, మా ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తరలించే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమం లో సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామ రావు,మాజీ సర్పంచ్ ఎడ్ల విజయ్ కుమార్,రాజపలీ సర్పంచ్ మల్లన,కందుగుల మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, మాందాడి పల్లి సర్పంచ్ ఎల్లయ్య, రిటైర్డ్ టీచర్ పలకాల ఈశ్వర్ రెడ్డి తదితరులతోపాటు నియోజవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కష్టకాలంలో ఆదుకున్న ఆలయ ఫౌండేషన్... గ్రామంలో ప్రశంసలు

**నిరుపేద కుటుంబానికి అండగా ఐఏఎస్ నరహరి**

వీణవంక మార్చి 22 (వాయిస్ టుడే): వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కు చెందిన కొత్తగట్టు సదానందం మంగిలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో, వారి చిన్నారి అనారోగ్యంతో మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. ఈ కష్టసమయంలో ఐఏఎస్ అధికారి నరహరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆలయ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించింది. బాధలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వికలాంగులకు జైపూర్ ఫుట్‌లు, వయోవృద్ధులకు వీల్‌చైర్లు అందించడం, నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయడం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, తలసేమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో గత పది సంవత్సరాలుగా సేవలందిస్తున్నామని వివరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత ఉద్యోగంలో ఉన్నప్పటికీ, స్వగ్రామానికి సేవ చేయాలనే తపనతో ఐఏఎస్ నరహరి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత శివాలయం గుడి చైర్మన్ పల్లెబోయిన రాజ్‌కుమార్ యాదవ్, అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల సోను, బూర ప్రభాకర్ పాల్గొన్నారు.



## గేట్ ఫలితాల్లో మెరిసిన సంజయ్‌కు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: నిర్మల్ మండలంలోని కొత్త పోచంపాడ్ గ్రామానికి చెందిన (శ్రీనగర్) చింతల సంగీత--రవీందర్ దంపతుల కుమారుడు చింతల సంజయ్ ఇటీవల వెల్లడైన ఆల్ ఇండియా గేట్ (జి ఎ టి ఈ) సివిల్ ఇంజనీరింగ్ ఫలితాల్లో 432 స్కోర్ సాధించి ప్రతిభ కనబరిచాడు. ఈ విజయంతో కుటుంబ సభ్యులు, బంధువులు, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం శ్రీనగర్‌లోని ఆయన నివాసంలో రవీందర్ మిత్రులు సంజయ్‌ను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజయ్ కృషి, పట్టుదల, నియమం విజయానికి కారణమని పలువురు అభినందించారు. గ్రామ యువతకు ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. సంజయ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకతతోనే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి ఉపయోగపడే ఇంజనీర్‌గా ఎదగాలని తన లక్ష్యమని చెప్పారు.ఈకార్యక్రమంలో గుమ్ముల అశోక్,తాటికొండ స్వామి,మిత్రులు,కాలనీవాసులు పాల్గొన్నారు.




# మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో వృద్ధి సాధించాలి


**మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: మున్నూరు కాపులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని భైంసా మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి సూచించారు. ఆదివారం భైంసా లోని గణేష్ నగర్ మున్నూరు కాపు సంఘ భవనం లో తాలూకా మున్నూరు కాపు హడ్ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా ప్రజాప్రతినిధులకు సన్మానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.. భైంసా లో తాలూకా స్థాయి మున్నూరు కాపు సంఘ భవనానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సహకారం తో స్థలాన్ని ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు.అందరు కలిసి ఉండి తాలూకా సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు హడ్ కమిటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.అందరు ఒక్కటై సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రాజకియం, విద్య రంగం, వ్యాపారం, వ్యవసాయం అన్ని రంగాల్లో వృద్ధి సాధించి ఆర్థికంగా మరింత ముందుకు సాగాలన్నారు.. కార్యక్రమనికి నూతనంగా ఎన్నికైనా సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు నియోజకవర్గం లోని ఆయా గ్రామాల నుండి పెద్ద మొత్తం లో తరలి వచ్చారు. కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, మాజీ తాలూకా సంఘం అధ్యక్షులు మెంచు గంగయ్య, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జుట్టు అశోక్, డాక్టర్ పోశెట్టి, హడ్ అక్ కమిటీ సభ్యులు ఏనుపోతుల మల్లేష్, పెండపు కాశినాథ్,, కొట్టె హన్మాండ్లు రిటైర్డ్ అధికారులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## శనగ కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించిన ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: భైంసా మార్కెట్ యార్డు, కుబీర్ మార్కెట్ యార్డు, తానూర్ గోదాం మరియు ముధోల్ (విట్టోలి) గోదాంలో మార్క్‌ఫెడ్, నాఫెడ్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. శనగ పండించిన రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అమ్మకాలు చేయకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మద్దతు ధర (ఎం స్ పి) కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం శనగకు క్వింటాలుకు రూ. 5875 మద్దతు ధర ఉన్నదని, పంటలో తేమ శాతం 14 శాతానికి మించకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేటు మార్కెట్ ధరలతో పోలిస్తే ఎం స్ పి ఎక్కువగా ఉండటం వల్ల రైతులు ప్రభుత్వ కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి లాభపడాలని ఆయన పేర్కొన్నారు.అలాగే త్వరలోనే మక్కా, జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం కోసం రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే ఆ కేంద్రాలు కూడా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.



## మిత్రుడి తల్లి ఆరోగ్యాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మార్చి-22 వాయిస్ టుడే : చిన్ననాటి మిత్రుడు తోటి క్లాస్మేంట్ తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుండగా స్వయంగా వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఆదివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చిన్ననాటి మిత్రుడు అయిన లారీ యజమాని మోత్కు అంజయ్య తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెళ్లి ఆమె ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్సను అందించాలని కోరారు. వారి వెంట తోటి మిత్రులు పలువురు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ అంకెల గారడీ లా ఉంది

**సామాజిక న్యాయం పాటించని బడ్జెట్!**

**అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను చూస్తుంటే అనేక అనుమానాలు ఉన్నాయని గతంలోనూ బడ్జెట్ కొన్ని విభాగాలకు ఘనంగా కేటాయించినప్పటికిని కూడా ఖర్చు చేయకుండా వదిలేసిన ఘటనలు చాలా ఉన్నాయి అని బిఎస్పినిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ విమర్శించారు. బడ్జెట్ విద్యా,వైద్య రంగానికి తక్కువ కేటాయించినారని అన్నారు. ఇది అంకెల గారడీలా మాత్రమే అని అన్నారు. 2026-27 వార్షిక బడ్జెట్ రుపాయలు 3,24,324 కోట్లుతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వాటాల వారీగా చూస్తే వ్యవసాయ రంగానికి 23,179 కోట్లు కేటాయించారు, రైతులను నమ్మించి నట్టేట ముంచేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు, మరియు 7.15 శాతం మాత్రమే విద్యారంగానికి 20 నుండి 30% కేటాయించి, 8.22శాతం నిధులు పరిమితం అయింది, దీని ఫలితంగా పేదలకు ప్రభుత్వం విద్య అందని ద్రాక్ష లాగా తయారయింది, వైద్య రంగానికి 13,679 కోట్లు అనగా 4.22 శాతం కేటాయించడం వల్ల విద్య,వైద్య రంగాలకు దూరం కావడం తప్ప మరొకటి లేదని అన్నారు,ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీలకు అనుకూలంగా కేటాయింపులు లేవని ఇది దారుణమని అన్నారు, ప్రధానంగా బీసీలు 56% ఉంటే మూడు శాతం మాత్రమే కేటాయించాలని, రాష్ట్రంలో సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తున్నామని చెప్తున్నారు కానీ అమలుకునోచడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు,అదే విధంగా జర్నలిస్టుల ప్రస్తావనే లేదు నిధులు కేటాయించకుండా సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు చేస్తారని అన్నారు,కనీసం అక్రిడేషన్ గూర్చి ప్రస్తావన కూడా లేదని అన్నారు. ఇస్తానన్న హామీల ఏక్కడ కూడా ప్రస్తవించలేదని అన్నారు , బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిన బడ్జెట్ అని అన్నారు,ఇది అంకెల గారడిల ఉన్నదని ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు.



## ముత్యాల పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: సారంగాపూర్ మండలం లోని తాంద్ర. జి గ్రామంలో పోతారాజులు, బద్ది పోచమ్మ,,నాగదేవతమ్మ, ముత్యాల పోచమ్మ దేవతలను గ్రామ వీడీసీ సభ్యులు మరియు గ్రామ ప్రజల మరియు ద్యావంత్ మహేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామ సర్గమ్మ ల దేవతల నుంచి బోనాలు ఎత్తుకొని తాంద్ర. జి గ్రామం లో విధి విధి గుండా తిరిగి బస్టాండ్ మరియు ఉరి బయట, మరియు మహాలక్ష్మి టెంపుల్ దగ్గర అమ్మ వారి చిత్ర పటం వేసి అలంకరణ చేశారు. మేక పిల్లలను గావు పట్టినారు. మహాలక్ష్మి టెంపుల్ ముందర కూడ గావు పట్టినారు. అనంతరం నూతన ముత్యాల పోచమ్మ,, బద్ది పోచమ్మ, పోతలింగన్న విగ్రహలను నెలకొల్పినారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, మహిళలు, యూవజన సంఘల సభ్యులు, పిల్లలు, పెద్దలు, గ్రామ విడిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో వృద్ధులకు, రిటైర్డ్ ఉద్యోగులకు మొండిచేయి తక్షణమే నిధులు కేటాయించాలి

## ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ కేవలం అంకెల గారడీగానే మిగిలిపోయిందని, ఇది సామాన్యుడి ఆకలిని, వృద్ధుల ఆవేదనను పట్టించుకోని బడ్జెట్ అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సయ్యద్ హైదర్ తీవ్రంగా విమర్శించారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం, రిటైర్డ్ ఉద్యోగులను మరియు ఆసరా కోసం ఎదురుచూస్తున్న వృద్ధులను విస్మరించడం శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం: రాష్ట్రంలో వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అయి ఏళ్లు గడుస్తున్నా వారికి రావాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి సెటిల్మెంట్ సొమ్ము అందక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. తమ సొంత డబ్బుల కోసం వృద్ధాప్యంలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం దౌర్భాగ్యం. ఈ బడ్జెట్‌లో రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.

**ఆసరా పింఛన్ల పెండింగ్ దరఖాస్తులు:**



నిర్మల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది వృద్ధులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురుచూస్తున్నారు. కొత్త దరఖాస్తులను వెంటనే ఆమోదించి, వారికి రావలసిన బకాయిలతో సహా పింఛన్ మొత్తాన్ని ఈ బడ్జెట్ ద్వారానే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. నిర్మల్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు: ఉత్తర తెలంగాణకు గుండెకాయ వంటి నిర్మల్ జిల్లాలో కాళేశ్వరం ప్యాకేజీ 27, 28 పనులు, ఇతర సాగునీటి ప్రాజెక్టులు నిధుల లేక నిలిచిపోయాయి. ఈ బడ్జెట్‌లో వీటికి నిధులు కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. అలాగే బాసర ట్రిపుల్ ఐటీ (RGUKT) సమస్యలను పరిష్కరించడంతో పాటు, నిర్మల్‌లో కొత్త యూనివర్సిటీ ఏర్పాటుకు నిధులు కేటాయించాలి.

**వైద్యం మరియు మౌలిక సదుపాయాలు:**

జిల్లా ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య పరికరాలు (MRI మెషిన్ వంటివి) మరియు స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకంపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. బీడీ కార్మికులకు ఈఎస్ఐ (ESI) ఆస్పత్రి సౌకర్యం కల్పించాలి. పట్టణాల్లో చెరువుల కబ్జాలను అరికట్టి, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ: సివిల్ సప్లైస్ విభాగంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, నిరుపేదలకు సక్రమంగా రేషన్ అందేలా చూడాలి. విద్యార్థుల హాస్టళ్లకు గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా బడ్జెట్ నిధులు సద్వినియోగం చేయాలి.

డిమాండ్: "ప్రభుత్వం తన విలాసాలకు ఇచ్చే ప్రాధాన్యతను సామాన్యుడి సంక్షేమానికి ఇవ్వాలి. రిటైర్డ్ ఉద్యోగుల కన్నీళ్లు, వృద్ధుల ఆకలి తీర్చలేని బడ్జెట్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ బడ్జెట్‌లో పేర్కొన్న అంశాలపై తక్షణమే స్పష్టమైన కేటాయింపులు చేయకపోతే, నిర్మల్ జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆందోళనలు చేపడతాం.

# ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు 'ఉగాది పురస్కారాలు - 2026'

**40 విభాగాలకు దరఖాస్తుల ఆహ్వానం**

**రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు అవకాశం**

**మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు**

**దరఖాస్తుకు చివరి తేదీ 05, ఏప్రిల్ 2026**

**వివరాలు వెల్లడించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు**






నాగార్జునసాగర్/హైదరాబాద్: మార్చ్ 22,(వాయిస్ టుడే): ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ.. అక్షరాయుధాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టులను గౌరవించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు పేర్కొన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతిభావంతులైన తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేవలం నిరసనలు, పోరాటాలకే పరిమితం కాకుండా, వృత్తిపరంగా జర్నలిస్టులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో 2023లో ఈ పురస్కారాల ప్రక్రియను ప్రారంభించామన్నారు. గత మూడేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, విజయవాడ నగరాల్లో అత్యద్భుతంగా కార్యక్రమాలను నిర్వహించామని, ఈ ఏడాది (2026) కూడా ఈ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించబోతున్నామని వివరించారు. గతంలో మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు , సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ , సుప్రీంకోర్టు పూర్వపు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ , వంటి మహనీయుల చేతుల మీదుగా ఉత్తమ తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు అందజేశామని, ఈ ఏడాది కూడా అంతే స్థాయిలో గొప్పగా నిర్వహించేందుకు ప్రయతిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 40 విభాగాలకు గాను 50 మంది జర్నలిస్టులకు ఉత్తమ జర్నలిస్టు పురస్కారం అందజేయనున్నట్లు తెలిపారు. అందులో మహిళా జర్నలిస్టులకు ప్రత్యేకంగా 5 పురస్కారాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రాజకీయంగా, పాలనాపరంగా విడిపోయినా జర్నలిస్టులు మాత్రం విడిపోలేదు అని, అందుకే మేమంతా తెలుగు జర్నలిస్టులం అని గర్వంగా చెబుతున్నామన్నారు. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం జర్నలిస్టుల ఐక్యతకు సంక్షేమానికి కృషి చేస్తుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రతియేటా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిభ కలిగిన జర్నలిస్టులను గుర్తించి, సమాజానికి మెరుగైన జర్నలిజాన్ని అందించడమే తమ సంఘం లక్ష్యమన్నారు.

వృత్తి పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన జర్నలిస్టులకు ఈ పురస్కారాలు మరింత ఉత్తేజాన్నిస్తాయని రంగనాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాలెంపాటి శ్రీనివాస్, బోడపాటి సుబ్బారావు, హనుమంతాచారి, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్జల శ్రీనివాస్, మేనం శ్యామ్, గడ్డం సత్యనారాయణ తదితరులు ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి కన్వీనర్ లుగా వ్యవహరిస్తున్నారు మరిన్ని వివరాలకు సంప్రదించండి. మీడియా కోఆర్డినేటర్, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం. 7036602022, 9866001612 సంప్రదించాలని కోరారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్



పాల్వంచ మార్చి 23 (వాయిస్ టుడే): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్చి 23వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా సాముల రాంరెడ్డి ఘన విజయం



హుజూర్ నగర్, మార్చి,22 (వాయిస్ టుడే ప్రతినిధి): జనవరి 30 తేదీన జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీ చేసిన హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ దీర్ఘకాలిక మాజీ అధ్యక్షులు సాముల రాంరెడ్డి ఘన విజయం సాధించారు. హుజూర్ నగర్ చరిత్రలోనే మునుపెన్నడు లేని విధంగా మొట్టమొదటిసారిగా ఈ ప్రాంతం నుండి రాంరెడ్డి బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించారు. ఆయన సుమారుగా మూడు దశాబ్దాల పాటు హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయన ఆ పదవికి రాజీనామా చేసి బార్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికలలో పోటీ చేశారు. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ లో 92 మంది న్యాయవాదులు ఓటు హక్కును కలిగి ఉండగా అందులో 71 మంది న్యాయవాదులు రాంరెడ్డి కి అనుకూలంగా ఓట్లు వేశారు. రాంరెడ్డి కి అనుకూలంగా వేయబడిన మరొక 08 ఓట్లు చెల్లుబాటు కాలేదు. అవి చెల్లుబాటు అయినట్లయితే రామ్ రెడ్డికి 79 ఓట్లు లభించి ఉండేవి. హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ తో పాటుగా కోదాడ, ఖమ్మం, సూర్యాపేట మిర్యాలగూడ, నల్లగొండ తదితర బార్ అసోసియేషన్లు పూర్తిగా రాంరెడ్డి కి మద్దతు ప్రకటించి ఓట్లు వేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ లలో రాంరెడ్డి కి అనుకూల పవనాలు వీచటముతో అతని గెలుపు నల్లేరు మీద నడకలాగ అయింది. కాగా అతని గెలుపు పట్ల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ల సభ్యులతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల బార్ అసోసియేషన్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.





## ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్‌కు స్వర్ణనంది ఉగాది పురస్కారం

ఖమ్మం, మార్చ్ 22 ( వాయిస్ టుడే ) ఖమ్మంలో రామగిరి పంక్షన్ హాల్ నందు మొగిలి మరియు నాగసాయి ఏంటర్ టైన్ మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది స్వర్ణనంది అవార్డుల ప్రధానోత్సవం లో వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్ సాహిత్య రంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు గాను గుర్తింపుగా మొగిలి గుణకర్, నాగసాయిలు సాహిత్య, వ్యాపార, కళారంగ, సినిమా ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించిన వారిలో మంత్రిప్రగఢ శ్రీనివాస రావు, నామవరపు కాంతే శ్వర్ రావు, కర్తనందం, కర్ణాటి శంకార్ రావు, పొనుగోటి ప్రసాద రావు, తులసి దాసు లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మొగిలి మాట్లాడుతూ సాహిత్యం ఖమ్మం కేంద్రం గా అనేక మంది వర్ధమాన కవులను ప్రోత్సాహిస్తూ మంచి పుస్తకాలు ప్రచురిస్తూ ఎంతో మంది ప్రముఖులను ఆహ్వానించడం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సత్కారాలు పురస్కారాలు ప్రశంసలు పొందిన లెనిన్ శ్రీనివాస్ ను సత్కరించుకోవడం ఆనందం గా ఉందన్నారు.




## మదీనా మెమోరియల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రంజాన్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం

హుజూర్ నగర్, మార్చి 22 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్‌నగర్ పట్టణంలో మదీనా మెమోరియల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న రంజాన్ లీగ్ క్రికెట్ మ్యాచ్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు ఐక్యతను కూడా పెంచుతాయని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఈ లీగ్ మ్యాచ్‌కు స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ 19 వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ 14 వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ జాని పాషా స్థానిక నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం సౌహార్ద వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య సాగింది. చివరగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖదీర్ రజాక్ ఎజ్జు హమీద్ అన్వర్ షఫీ అలీమ్ రహీం నజీర్ అజిని ఇర్ఫాన్ కరీం నబీ షరీఫ్ అహ్మద్ ఖాన్ సాదిక్ జిలానీ సలీం పాషి తదితరులు పాల్గొన్నారు.

## 17 డివిజన్ బిజెపి కార్యకర్తల సమావేశం

వరంగల్ ( వాయిస్ టుడే ) మార్చి 22 : గ్రేటర్ వరంగల్ రానున్న కార్పొరేషన్ ఎన్నికల సందర్బంగా డివిజన్ లో బిజెపి గెలుపే లక్ష్యంగా డివిజన్ అధ్యక్షులు బొజ్జం విజయ్ అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశన్ని దుపకుంటలో ఆదివారం నిర్వహించారు. దీజీ పార్టీ తరపున కార్పొరేటర్ గెలుపే లక్ష్యంగా జరిగిన ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వంగాల సత్యనారాయణ రెడ్డి కార్పొరేటర్ కంటెస్టెంట్ సైండ్ల సాయిలు అధ్యక్షులు బొజ్జం విజయ్ ప్రధాన కార్యదర్శి బట్టమేకల శ్రీనివాస్ శక్తి కేంద్రం ఇంచార్జ్ బట్టమేకల కృష్ణంరాజు,ఒ బి సి అధికార ప్రతినిధి నాంపల్లి రవీందర్ బీజేవైఎం అధ్యక్షులు కుసుమ రాము , కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎనుముల శ్రీనివాస్ రెడ్డి , బూత్ అధ్యక్షులు ఎలుమకంటి శేఖర్, రాజిరెడ్డి , దొంతి మహేందర్ రెడ్డి అలాగే బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.




## తులసి దాసు కు స్వర్ణనంది పురస్కారం

ఖమ్మం, మార్చ్ 22 (వాయిస్ టుడే ): ఖమ్మంలోని బైపాసు రోడ్డు రామగిరి పంక్షన్ హాల్ నందు ఖమ్మం నగరానికి చెందిన ఆధ్యాత్మిక వాది, కవి తులసిదాస్ ను స్వర్ణనంది పురస్కారం తో మొగిలి మరియు నాగసాయి ఏంటర్ టైన్మెంట్ సంస్థ ప్రముఖుల చేతులతో ఘనంగా సత్కరిస్తూ వారు సాహిత్యం తోపాటు అనేక గ్రశీదాలను ఉచితంగా పంచడం, సమాజాన్ని సన్మార్గంలో నడిపించే అనేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ఆయన ప్రత్యేకత గాకొనియాడినారుపాలకుర్తి కృష్ణ, మొగిలి గుణకర్, లెనిన్ శ్రీనివాస్, కర్నాటి శంకర్ రావు, పొనుగోటి ప్రసాదరావు, ఇంకా మరికొంత మంది ప్రముఖుల చే సత్కరించారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.



## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు

**మొబైల్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మార్చ్ 22: నిర్మల్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం మాత్రమే కాకుండా చట్టపరంగా కూడా శిక్షార్హమని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు, లైసెన్స్ రద్దు వంటి చర్యలు ఉంటాయని వాహన దారులను హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకుండా కార్ డ్రైవ్ చేయడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం,అతివేగం, ట్రిపుల్ రైడింగ్ వంటి నిబంధనల ఉల్లంఘనలపై చట్ట పరమైన కేసులు నమోదు చేయబడుతామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని, తమ కుటుంబాల భద్రత కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.




## ఝరాసంగం కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకున్న మెదక్ అదనపు ఎస్పీ మహేందర్

ఝరాసంగం, మార్చి 22 (వాయిస్ టుడే) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం మెదక్ అదనపు ఎస్పీ మహేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడం భాగ్యంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అదనపు ఎస్పీ మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, కమిటీ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మేదపల్లిలో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

ఝరాసంగం మార్చ్ 22 (వాయిస్ టుడే) : ఝరాసంగం. మండల కేంద్రమైన మేదపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రమంలో బి సి కాలని లో సర్పంచ్ కొల్లూరు అరుణ నరేందర్ రెడ్డి పూజలు చేసి, ముహూర్తం నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ యువ నాయకులు అశ్విన్ పాటిల్, అభిలాష్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ మజర్ అహ్మద్, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, యకూబ్ షరీఫ్ వార్డు సభ్యులు మరియు గ్రామ యువ నాయకులు శేఖర్,దిలీప్, లక్ష్మణ్, భాగప్ప, అజార్ అహ్మద్, ఖైరు పాటిల్ శ్రీనివాస్, పరమేష్‌తో పాటు గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.?గ్రామస్తుల. నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణమే తమ ధ్యేయమని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**